# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 1, డిసెంబర్, 2022 16 పేజీలు


## వరంగల్ పోలీస్ కమీషనర్‌గా ఎ.వి రంగనాథ్ ఐపిఎస్



వరంగల్ క్రైం, ప్రభాతవార్త : వరంగల్ పోలీస్ కమీషనర్‌గా ఐపిఎస్ ఎ.వి రంగనాథ్ ను నియమిస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వరంగల్‌లో పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన డా.తరుణ్ జోషిని డిజిపి కార్యాలయంకు అటాచ్ చేస్తూ బదిలీ చేసింది. గతంలో హైద్రాబాద్ ట్రాఫిక్ విభాగంలో జాయింట్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఐపిఎస్ ఎ.వి రంగనాథ్ బుధవారం వరంగల్ కమీషనరేట్ కార్యాలయంలో చార్జి తీసుకున్నారు.

## ప్రాథమిక సహకార సంఘాల్లో...

# దొడ్డిదారి ప్రమోషన్..?




ప్రభాతవార్త ప్రతినిధి,ములుగు: అవినీతిలో తగ్గేదే లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు డిసిఓ కార్యాలయంలోని అవినీతి పరులు. ఇప్పటికే ఆదివాసీ ఇసుక సొసైటీల ఏర్పాటు పేరుతో లక్షల్లో వెనకేసుకున్నట్లుగా ఆ కార్యాలయంలోని అవినీతి కి(స)ంగ్‌పై ఆరోపణలు వస్తూనే ఉండగా తాజాగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సహకారసంఘాల్లో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపధ్యంలో డిసిఓ కార్యాలయం అవినీతి కోసమే పుట్టిందా అన్నట్లుగా అనిపిస్తోంది.

2 లో..

- ఇక్కడా అవినీతికింగ్ ఓవర్'యాక్షన్'
- అనర్హులను అందలమెక్కిస్తూ....
- నిబంధనలకు విరుద్దంగా పదోన్నతులు
- సీనియర్లకు శఠగోపం
- సేల్స్‌మెన్లు, ఆపరేటర్‌లకు ప్రాధాన్యం
- పైసలు,పైరవీలకు తలొగ్గి
- అర్హతకు అన్యాయం
- డిసిఓ కార్యాలయంలో మరో అవినీతిపర్వం

# కరప్షన్ @కుడా

- నగరం చుట్టూరా అక్రమ వెంచర్లు
- అక్రమ వసూళ్ల దందాలో అధికారులు లీడర్లు
- వెంచర్ యజమానులంతా ఎమ్మెల్యేల బినామీలే..?



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతున్న చారిత్రత్మకమైన ఓరుగల్లు నగరం శరవేగంగా విస్తరిస్తుండటంతో రియల్ వ్యాపారులు రోజు రోజుకు పేట్రేగిపోతున్నారు. నగర చుట్టూరా పుట్టగొడుగుల్లా వందలాది నాన్ లేఔట్ వెంచర్లు చేస్తూ రియల్ వ్యాపారులు అక్రమంగా కోట్లకు పడుగలెత్తుతూ రియల్ దందా కొనసాగిస్తున్నప్పటికి అక్రమ లేఔట్ వెంచర్లపై కొరడ జులిపించాల్సిన ఓరుగల్లు కూడా, రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పట్ల ఓరుగల్లు నగర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

16లో..

## లంచం తీసుకుంటూ

# పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

ఇంటి అనుమతికోసం రూ.4500 లంచం డిమాండ్

కార్యదర్శితోపాటు ఏసీబీకి చిక్కిన మరొకరు






2 లో..

## కమల నాథులకు

# కూల్ వార్నింగ్

వరంగల్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎలాడైనా అధికారంలోకి రావాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఆచితూచి ఎత్తులు వేస్తున్న రాష్ట్ర కేంద్ర బిజెపి పెద్దలకు తెలంగాణలో క్షేత్ర స్థాయిలో పార్టీ నాయకుల తీరు తలనొప్పిగా మారుతోంది. తమకు తామే నాకే ఎమ్మెల్యే టికెట్ నాకు పై నాయకుల సపోర్ట్ ఉందని సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ అధికంగా ఊహించుకుంటున్న నేతల తీరు బిజెపి అధిష్టానం దృషిలో పడింది.



2 లో..

# దొడ్డిదారి'ప్రమోషన్'..?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాథమిక సహకారసంఘాల్లో చోటుచేసుకునే పరిణామలపై పట్టించుకునే వారు లేకపోవడంతో ఇక్కడ అవినీతి కింగ్‌లు రెచ్చిపోతున్నారు. అధికారం ఉంది అనే అహంకారంతో పైసలు, పైరవీలకు తలొగ్గి నిబందనలు అతిక్రమిస్తున్నారు. ములుగుజిల్లాలో కొన్ని ప్రాథమిక సహకారసంఘాల్లో జరిగిన సిఇఓ ప్రమోషన్ల వ్యవహారంలో అనేక లొసుగుల ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవలె ములుగుజిల్లాలోని డిసిఓ కార్యాలయంలో ఇసుక సొసైటీల మాటున లక్షలు గుంజుతున్న ఓ అవినీతి అధికారి భాగోతం ఒక్కొక్కటిగా 'వార్త' వెలుగులోకి తెస్తున్న నేపథ్యంలో ఆ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై సమాచారం వస్తోంది. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక సహకారం సంఘాల్లో కొన్నింటిలో జరిగిన సిఇఓల నియామకం దొడ్డిదారిలో సాగినట్లుగా తెలుస్తోంది. సీనియర్లను కాదని అర్హతలేనివారిని సిఇఓ సీట్లో కూర్చోబెట్టిన ఘనతను జిల్లా డిసిఓ కార్యాలయం దక్కించుకుంది. ఆయా సహకారసంఘాల్లో సేల్స్‌మెన్లుగా కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ స్టాఫ్‌అసిస్టెంట్లను ప్రమోషన్లు వరించిడం వెనక అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. సహకారం చట్టాన్ని బైలాలను తుంగలో తొక్కి అవినీతిపరులు ఇష్టారాజ్యంగానే ప్రమోషన్లు ఇచ్చారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆడైనా..ఈడైనా..పైసలే తింటాం..**

ఎనీటైం... ఎనీసెంటర్...పైసలొస్తే ఎంతకైనా దిగజారుతాం అంటున్నారు డిసిఓ కార్యాలయంలోని అవినీతి బృందం. ఇటీవలె ఆ కార్యాలయంలోని అవినీతి గ్యాంగ్ ఇసుక సొసైటీల పేరుతో లక్షల్లో గుంజేసారనే తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ వ్యవహారంతోనే జిల్లాలో అత్యంత అవినీతి జరిగే కార్యాలయంగా రికార్డు నెలకొల్పింది. అవినీతిలో తమ రికార్డులు ఎవరూ బ్రేక్‌చేయరు అన్నట్లుగా తాజాగా ఆశాఖలోని అవినీతి పరులు చేసిన దొడ్డిదారి ప్రమోషన్ల వ్యవహారం ఒకటి చర్చలోకి వచ్చింది. దీంతో అవినీతిలో ఆకార్యాలయానికి ఇప్పట్లో పోటీఉండదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.

**మాపియాతో జతకట్టి...కలెక్టర్ ఆదేశాలు విస్మరించి**

ములుగులో అవినీతి కట్టడిచేసే నిజాయితీపరులు లేకపోవడంవల్లే అవినీతి పరులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని వెంకటాపురం మండలంలో వీరభద్రవరం, రామచంద్రాపురం ఇసుక సొసైటీల్లో కొన్ని నిబందనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినట్లు వచ్చిన ఆరోపణలు ఫిర్యాదుల నేపథ్యంలో ఆయా సొసైటీలపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని సమాచారం. అయితే కలెక్టర్ ఆదేశాలను వెంటనే మాఫియాకు అందజేస్తూ ఆయన ఆదేశాల అమలులో జాప్యంచేస్తూ తప్పించుకునే దోరణిలో వ్యవహరిస్తున్న అవినీతి బృందం కాలయాపన చేస్తూపోవడం విస్మయానికి గురిచేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల బదిలీలు ఉంటాయని అంతవరకు తానూ జాప్యంచేస్తూ పోతానని ఇసుక బినామీలకు హామీ ఇచ్చిన అవినీతికింగ్ అందుకు తగ్గట్టునే ఉన్నతాధికారి ఆదేశాలను పూచికపుల్లతో సమానంగా తీసిపారేస్తున్నారనే ప్రచారం జోరుగానే సాగుతోంది. కాగా ప్రాథమిక సహకారసంఘాల్లోని సిఇఓపోస్టుల నియామకాల్లో సైతం అక్రమాలు జరిగాయనే ఆరోపణల పైనైనా జిల్లా కలెక్టర్ సీరియస్‌గా తీసుకొని నిజాయితీగా, నిర్భయంగా విచారణ చేయిస్తే అనేక అవినీతి కార్యకలాపాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉంటోంది.

# కరప్షన్ @ కూడా

(మొదటి పేజీ తరువాయి..)

ఓరుగల్లు నగరంలోని కూడా, కార్పొరేషన్, రెవిన్యూ కార్యాలయాలు అవినీతికి నిలయాలుగా మారుతూ అక్రమ రియల్ దందాను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారన్నా ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓరుగల్లు నగర పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ దారుల నుండి వందలాది ఎకరాలను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేస్తూ రియల్ బూదందా వ్యాపారులు అడ్డగోలుగా వెంచర్ల పేరుతో ఎక్కువ రేట్లకు ఫ్లాట్లను విక్రయిస్తుండటంతో సామాన్యులు ఫ్లాట్లు కొనుక్కొని ఇండ్లు కటు ్టకోవాలన్న ఫ్లాట్లు అందని ద్రాక్షగా మారాయని సామాన్యులు విలవిలలాడుతున్నారు. కాగా నగర చుట్టూరుగా కూడా ఆధ్వర్యంలో లేఔట్ వెంచర్లను చేపడుతున్న కూడా పాలకవర్గాలు కూడా లేఔట్‌లో ఒక్కసారిగా అధిక రేట్లను పెంచుతుండటంతో కూడా లేఔట్ వెంచర్ల చుట్టు పరిసర ప్రాంతాల్లోనే రియల్ వ్యాపారులు అక్రమ వెంచర్లు చేస్తూ లైఔట్ ఫ్లాట్ల ధరలనే బూచిగా చూపిస్తూ వినియోగదారులను నిండా ముంచుతున్నారు. కాగా అట్టి అక్రమ వెంచర్ల యజమానులు, రియల్ వ్యాపారులు గ్రేటర్ ఓరుగల్లు పరిధిలో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే బినామీలేనని తేలడంతో ఉన్నతాధికారులు సైతం వారిపై చర్యలు తీసుకోవాలన్నా ఏ అధికార పార్టీ ఎమ్మెల్యే నుండి ఏ ఫోన్ వస్తుందని ఉన్నతాధికారులు జంకుతున్నారు. కాగా కూడా కార్యాలయంలోని కొందరు అధికారులు భారీ మొత్తంలో అక్రమ వెంచర్ల యజమానుల భారీ ముడుపులు పుచ్చుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ రియల్ వ్యాపారులు రోజు రోజుకు మరింత విస్తరిస్తున్నారు. కాగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికైనా కార్పొరేటర్లు, నగర ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు నగర అభివృద్ధి చేస్తామని ఎన్నికైన నగర కార్పొరేటర్లందరు రియల్ భూదందాలో భాగస్వాములు అవుతుండటంతో కంచ చేను మేసిన విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారుల వ్యవహారం ఉందని నగర ప్రజలు మండిపడుతున్నారు. నగరంలో అక్రమంగా భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు రోజు రోజుకు పెరిగిపోతుండటం ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుండటం, సామాన్యుల ఫ్లాట్లను సైతం కబ్జాదారులు ఆక్రమించుకొని సామాన్యులను ముప్పుతిప్పలు పెడుతున్నప్పటికి అటు అధికారులు పోలీసులను సైతం ఆశ్రయించినప్పటికి ఫలితం మాత్రం కానరావడం లేదని సామన్య ఫ్లాట్ల యజమానులు లబోదిమంటున్నారు. కాగా అక్రమ వెంచర్లను నివారించాల్సినటువంటి కూడా అధికారులు, రెవిన్యూ అధికారులు, కార్పొరేషన్ అధికారులు పాలకవర్గం కనుసన్నుల్లోనే ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. కాగా కార్పొరేటర్లు పాలకవర్గం మూముళ్ల వసూళ్లలో భాగస్వామ్యం ఉండటంతో అక్రమ రియల్ వ్యాపారులు, అక్రమ వెంచర్లు వేస్తూ రోజు రోజుకు పేట్రేగిపోతున్నారు. అవినీతి నిలయాలకు కేరాఫ్‌గా మారిన కరప ్షన్‌ను పాల్పడుతున్న అధికారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# కమల నాథులకు కూల్ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి..)

అనుచరులతో ప్రత్యర్ధి నాయకులపై దుస్ప్రచారన్ని తీవ్రంగా తప్పు పడుతోంది ఇటీవల జరిగిన బిజెపి శిక్షణా తరగతుల సందర్భంగా వచ్చిన జాతీయ నాయకుల దృష్ట కి ఈ విషయం చేరడంతో ఈ విషయమె పార్టీ ముఖ్యనాయకుల నుండి సమాచారం సేకరించినట్లు ప్రచారం. అభ్యర్ధులను ముందే ప్రకటించే సంప్రదాయం బిజెపిలో లేదని మరోసారి గుర్తు చేసి తీవ్రంగా హెచ్చరించినట్లు పార్టీ శ్రేణిల్లో జోరుగా చర్చ జరుగుతోంది. క్రింది స్దాయిలో నాయకుల తీరుపై ఆగ్రహంగా ఉన్న కేంద్ర పెద్దలు రాష్ట్ర శాఖ ద్వారా చురకలు అంటించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సారి ఎలాగైనా అధికారంలోకి రావాలని అందుకొసం క్షేత్ర స్దాయిలో నాయకులు సమన్వయంతో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని, వర్గాల పేరుతో నాయకుల మధ్య విభేదాలను పార్టీ పై రుద్ది కార్యకర్తలను పార్టీని అయోమయంలోకి నెట్టితే భారీ మూల్యం చెల్లించుకొవాల్సి వస్తుందని హెచ్చరించినట్టు తెలుస్తుంది. ఈ విషయమై సదరు నేతలపై జాతీయ నాయకత్వం గుర్రుగా ఉన్నట్లు క్రమ శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలుస్థోంది..

**పార్టీ శ్రేణుల్లో గుబులు :**

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కు కూడా గతంలో తన టికెట్ ఎక్కడా ఎలా అనేది కూడా తనకి క్లారిటీ లేదని అధిష్టానం అదేశానుసారం పనిచేయాల్సిందే అని పలు సందర్భల్లో వ్యాఖ్యానించడం చూశాం. ఎన్నికల్లో ప్రత్యర్ధి పార్టీ అభ్యర్దుల బలా బలాలను అన్ని కోణాల్లో అర్హులైన అభ్యర్దులనే ఈ సారి బరిలో దించేందుకు పార్టీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. తెరాస పార్టీ వరుసగా 2సార్లు అధికారంలోకి రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఢీకొట్టాలంటే అన్ని విధాలా బలమైన దమ్మున్న అభ్యర్థులకోసం పార్టీ అధిష్టానం వేట సాగిస్తున్నట్టు తెలుస్తుంది. ఇప్పటి నుండ ి ఖర్చులు పెట్టుకుని పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చే నాయకులకు తీరా టికెట్ రాకుంటే ఎలా అన్న గుబులు పట్టుకుంది. అప్పటికప్పుడు టికెట్ రాకపోతే ఇతర పార్టీలో అవకాశం లేకపోతే ఎలా అనే అంతర్మధనంలో బిజేపి ఉన్నత నాయకులు పడిపోతున్నారు.

**వ్యూహ రచనలో బిజెపి అధిష్టానం :**

తెలంగాణాలో అధికార పార్టీపై వ్యతిరేఖత మెండుగా ఉడంటంతో రాష్ట్రంలో కూడా పార్టీలో చురుగ్గా ఉన్న యువ నాయకత్వానికి, కమ్యూనిటి ప్రజాదరణ కలిగిన అభ్యర్దులకు పెద్ద పీట వేసే సూచనలు కూడా మెండుగా కనిపిస్తున్నాయి. అదికార సార్టీతో పాటు ఇతర పార్టీలు సైతం ఇదే సంధాలో ముందుకెళ్తున్నట్లు కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో రాష్ట్ర స్దాయిలో కొత్తగా బిజెపి తీర్ధం పుచ్చుకున్న నాయికుల పార్టీ సిద్దాంతలకు కక్కలేక మింగలేక అయోమయం పడుతున్నట్లు పార్టీ శ్రేణుల్లో చర్చ నీయంశం అవుతోంది. కాని కొందరు నేతలు మాత్రం మీడియా ప్రతీనిధులతో, పార్టీ నాయకులతో, కార్యకర్తలతో తానే ఎమ్మెల్యే అభ్యర్ధిని అని స్వయం ప్రకటిత అభ్యర్దులుగా మారిపోతున్నారు. నిబద్దత గల బిజెపి కార్యక్తలు సదరు నాయకుల తీరుతో పార్టీని ప్రజల్లో నవ్వుల పాలు చేస్తున్నారని వాపోతున్నారు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా సెల్ప్ డబ్బా కొట్టుకుంటున్న నేతలపై పార్టీ ఏరకమైన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే...

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సర్వజ్ఞ విద్యార్థి

*విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 30 ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలోని విడివోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 6వ తరగతి చదువుతునన ఇస్సంపల్లి సాయి గణేష్ భార్గవ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పతకాన్ని సాధించాడు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు అతనికి ఈ మేరకు ధృవ పత్రాన్ని అందజేసి పతకంతో సత్కరించారు. కీబోర్డ్‌పై అతి తక్కువ సమయంలో 15 పాటలకు నేపథ్య సంగీతం అందించి తనలోని ప్రతిభను చాటుకున్నాడు. ఈ క్రమంలో భార్గవ్‌కు ఆ పుస్తకంలో చోటు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి ఇస్సంపల్లి సాయి గణేష్ భార్గవను అభినందించారు. తమ స్కూల్ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రకాల అంశాలలో ప్రోత్సహించి ముందుంచడానికి వినూత్న ప్రణాళికలలో ముందుకెళ్తున్నామని తెలిపారు. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను



వెలికితీసి తీర్చిదిద్దేందుకు తమ విద్యా సంస్థలో విద్యార్థులకు విద్యతో పాటు సంగీతం, సాహిత్యం, నృత్యం, పెయింటింగ్ వంటి కళల్లో ప్రత్యక శిక్షణను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పతక గ్రహీత భార్గవను ఆయనతో పాటు డైరెక్టర్ నీలిమ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిలు, తోటి విద్యార్థులు అభినందించారు.

# చిత్రలేఖనంలో న్యూవిజన్‌కు పతకాల పంట

*విద్యా విభాగం ఖమ్మం, నవంబర్ 30 ప్రభాతవార్త:*

ప్రపంచ బాలల దినత్సవం సందర్భంగా ఈ నెల 20న ఎస్ఆర్‌కెవి ఆధ్వర్యంలో నగర స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో నగరంలోని న్యూవిజన్ పాఠశాల చిన్నారులు కకుంచలతో రంగులద్ది ప్రథమ, ద్వితీయ, రెండు ప్రోత్సహక బహుమతులు గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ అబాద్ అలీ తెలిపారు. జూనియర్స్ విభాగం నుండి కె.యస్. లక్ష్మి సాయి ప్రణీత (6వ తరగతి) ప్రథమ బహుమతిని, సీనియర్స్ విభాగం నుండి జి. వర్షిత (8వ తరగతి) ద్వితీయ బహమతిని, యం.బేవిక రాజ్ (9వ తరగతి), జి. నెహరి (6వ తరగతి) ప్రత్యేక రజత పతకాన్ని, కెయస్ శ్రీలక్ష్మి సాయి ప్రణీత ఆల్ కేటగిరీ బెస్ట్ డ్రాయింగ్ ప్రోత్సహక బహుమతిని అందుకున్నారని, మొత్తం ఐదు బహుమతులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ చిన్నారులను న్యూవిజన్ విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్స్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్ అబాద్ అలీ, చిత్రలేఖన ఉపాధ్యాయుడు డి. సతీష్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 30, ప్రభాతవార్త*



నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకోవాలని లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ భాస్కరచారి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బ్యాంకు ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు జీవన జ్యోతి, బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పతకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు అందించే డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అపరిచితులకు, ఖాతాదారుల వివరాలను ఓటిపి వివరాలను చెప్పవద్దన్నారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే టోల్ ఫ్రీనెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. పది సంవత్సరాల లోపు ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ మేనేజర్ రాజయ్య, మేనేజర్ శ్రీనివాస్, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, సిబ్బంది బ్రహ్మాచారి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర సభ్యుడిగా అశోక్

*చెన్నారావుపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*




గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన అబ్బదాసి అశోక్ ఎన్నికయ్యారు. నాగర్ కర్నూల్‌లో ఈ నెల 26, 27వ తేదిల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో అశోక్‌ను ఎంపిక చేస్తూ అదిష్టానం ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా అశోక్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్‌లో సభ్యుడిగా ఉంటూ సంఘం చేపట్టే పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నాడు. ముఖ్యంగా సిఐటియు ఇచ్చిన పిలుపు మేరకు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఎన్నో పోరాటాలను విజయవంతం చేశారు. అశోక్, చేస్తున్న పోరాట కృషిని గుర్తించిన రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తమ ఎన్నికకు సహకరించిన యూనియన్ గౌరవ అధ్యక్షులు పాలడుగుల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్యతో పాటు జిల్లా, డివిజన్, మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## నేరాలు-దారుణాలు



## మున్సిపల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*



నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మిక, ఉద్యోగుల పట్ల మున్సిపల్ కమీఅషనర్ మానసికింగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విచారణ జరిపి తనపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్ మాట్లాడుతూ తండ్రి పాత్రలో ఉండి అందరిని సమన్వయ పరుస్తూ పని చేయించాల్సిన కమీషనర్ కంచె చేను మేసిన విధంగా స్పందించి మున్సిపల్ కార్మిక ఉద్యోగులతో సమావేశపరిచి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గత మూడు రోజుల నుంచి కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేస్తుంటే కమీషనర్ తన తీరు మార్చుకోకుండా నన్ను ఏమి చేయలేరు అని అదేవిధంగా వ్యవహరించడం ఆయన మొండితనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికీ తీరు మారకపోతే పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుజ్జుల ఉమా, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు హనుమకొండ సంజీవ, ఇప్ప సతీష్, ములుగూరి రాజు, తోటకూరి రాజేష్, తెలకలపల్లి లక్ష్మీనారాయణ, రాయణ హనుమకొండ ఆనందం, గణిపాక ప్రశాంత్ నరసింహా రాములు జాటోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నా వ్యక్తిగతం గురించి మాట్లాడే హక్కు షర్మిలకు ఎక్కడిది

### - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*



ప్రతి వ్యక్తికి వ్యక్తిత్వం ఉంటుందని ఒకరి వ్యక్తిత్వం గురించి మరొకరు విమర్శించే హక్కు ఎవరికి ఉండదని నాకు వ్యక్తిత్వం గురించి మాట్లాడే హక్కు వైఎస్ఆర్ షర్మిలకు ఎవరు ఇచ్చారని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ షర్మిలకు తెలంగాణలో పాదయాత్ర చేసుకునే హక్కు ఉన్నప్పటికి వ్యక్తిగత పరమైన అంశాలను మాట్లాడటం సరికాదన్నారు. ఒక మహిళా అని ఓపిక పడుతుంటే విచ్చలవిడిగా మాట్లాడటం సరికాదన్నారు. ఏపిలో జగన్ ప్రభుత్వంలో సమస్యలు లేవా అని ప్రశ్నించారు. షర్మిల వెనుక ముమ్మాటికి బిజెపి హస్తం ఉందని ఆనాడు కాంగ్రెస్, బిజెపి, టిడిపి నడిపిన ప్రభుత్వాలలో సమస్యలు లేనట్లుగా కేసిఆర్ పాలనలోనే సమస్యలు ఉన్నట్లు విమర్శలు చేయడం ఎందుకన్నారు. తెలంగాణలో పుట్టిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వంలో ఉన్న సమస్యలు అడిగే హక్కు ఉందని కాని వైఎస్ షర్మిలకు తెలంగాణ గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని అన్నారు. నా వద్ద ఉన్న ఆస్తులన్ని ముందుంచుతానని నీ ఆస్తులను కూడా ప్రజల ముందు ఉంచాలని ఇద్దరి ఆస్తులను కలిపి నియోజకవర్గ అభివృద్ధి ఖర్చుపెట్టేందుకు షర్మిల సిద్దమేనా అన్నారు. విద్వేషపూరితమైన తప్పుడు మాటలు మాట్లాడితే తెలంగాణలో షర్మిల పాదయాత్రను ప్రజలే అడ్డుకుంటారన్నారు. మా ప్రభుత్వంలో ఏమైనా తప్పిదాలు ఉంటే సబ్జెక్టు పరంగా మాట్లాడితే స్వాగతిస్తాం కాని వ్యక్తిగత మైన పిచ్చికూతలు కూస్తే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసుకోవచ్చని హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని తాను రైతు బిడ్డను అయినందునే ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసానని అందుకు తాను గర్వ పడుతున్నానే తప్పా ట్రాక్టర్ డ్రైవర్‌ను అని ఎప్పుడు ఇబ్బంది పడలేదన్నారు. వేల కోట్లు అక్రమంగా సంపాదించవని అవసరపు ఆరోపణలు చేశావు కదా దమ్ముంటే ప్రజా క్షేత్రంలోకి వచ్చి ఎవరి ఆస్తులు ఎన్నో ప్రజల ముందు ఉంచుదామన్నారు. మీకు, మీ కుటుంబానికి తెలంగాణలోని పలు జిల్లాల్లో వందల ఎకరాలు ఉన్నాయని మీ భర్తకు ఎన్ని భూములు ఉన్నాయో ప్రజలకు తెలుసని గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే బయ్యారం గణులను ఆక్రమించాలని చూస్తే నేనే అడ్డుకున్నానని తెలిపారు. ఇప్పటికైనా షర్మిల వ్యక్తిగత పరమైన ఆరోపణలు కాకుండా రాజకీయ పరమైన అంశాలపై పాదయాత్ర చేసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, ఖానాపురం ఎంపిపి వేముపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, నాయకులు గోనె యువరాజు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో దొంగలు ఎవరు?

### - అర్ధరాత్రి తండలో పట్టుకున్న 75 క్వింటాళ్ళు

*కురవి, నవంబర్ 30, ప్రభాతవార్త:*



ప్రతి నెల ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కొంతమంది రేషన్ డీలర్లు ప్రైవేట్ వ్యక్తులకు అధిక మొత్తంలో విక్రయాలు జరుపుతున్నారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళలో ఇతర ప్రాంతాలకు కొంతమంది అధికారుల కనుసైగలతో తరలిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలులాగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఏదైనా అనుకోకుండా ప్రజలకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడిస్తే ఆ సమాచారాన్ని అధికారులకు తెలియపరిస్తే గత్యంతరం లేక వచ్చి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత శాఖాధికారులకు అప్పగిస్తున్నారు. ఇలాంటి సమయంలో రేషన్ డీలర్లు, ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చే భారీ ఎత్తున ముడుపులు తీసుకుని ఎలాంటి హాని జరగకుండా వదిలేస్తున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామ శివారు బంచరాయితండలో మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని రామన్నపేట ప్రాంతానికి చెందిన లునావత్ మట్టయ్య అనే వ్యక్తి రేషన్ డీలర్ల నుండి కొనుగోలు చేసిన సుమారు 75 క్వింటాళ్ల బియ్యం ఒక ఇంట్లో నిల్వ ఉంచడంతో ఈ విషయాన్ని తండావాసులు పోలీసులకు సమాచారమివ్వగా వెంటనే ఎస్సై రామునాయక్ ఆధ్వర్యంలో పోలీసు బృందం అక్కడకు చేరుకొని అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఈ సంఘటనపై బాధితుడైన లునావత్ మట్టయ్యపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల పెద్దికి వెంటనే క్షమాపణ చెప్పాలి

*నెక్కొండ, నవంబర్ 30, ప్రభాతవార్త*



వైఎస్ఆర్‌టిపి అద్యక్షురాలు షర్మిల పాదయాత్రలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై మీద విచ్చలవిడి మాటలతో రెచ్చగొట్టి దుర్భాషలాడినందుకు ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పి తెలంగాణ రాష్ట్రంలో మీ యొక్క పర్యటన చేసుకొని వెళ్లిపోవాల్సిందిగా కోరుకుంటున్నామన్నారు. మీ తీరు మార్చుకొని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడి ప్రచారం చేసుకుంటానంటే సరేసరి లేకుంటే మొన్నటి కంటే తీవ్రస్థాయిలో పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, సంగని సూరయ్య, సూరం రాజిరెడ్డి, కొణిజేటి బిక్షపతి, దొనికేన సారంగపాణి, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

*కేసముద్రం, నవంబర్ 30, ప్రభాతవార్త*




విద్యా సంస్థలలో ర్యాగింగ్ చేయడం చట్టపరంగా నేరమని కేసముద్రం ఎస్ఐ కొగిల తిరుపతి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్ కారణంగా తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని, దాని వల్ల ర్యాగింగ్‌కు గురైన వారు, ర్యాగింగ్ చేసిన వారు కూడా మానసిక ఇబ్బందులకు గురవుతారన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చదువుపైనే తమ మనసు లగ్నం చేసి బంగారు భవిశ్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో పది మంది విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్ టీం ఏర్పాటు చేసారు. కళాశాలలో ర్యాగింగ్ జరిగితే ఈ కమిటీ వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్‌తో పాటు అద్యాపక, అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# పరకాల వార్త

# రైతు వ్యతిరేకి కేసిఆర్‌ను గద్దె దించడం ఖాయం

**- అశోక్‌రెడ్డి టిపిసిసి కార్యదర్శి**

*పర్వతగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు పరకాల నియోజకవర్గం ఇనగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి కార్యక్రమం స్థానిక పరకాల బస్టాండ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి అశోక్‌రెడ్డి బొంపెల్లి దేవేందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసిఆర్ ప్రభుత్వం రైతులకు అనేక రకాలుగా హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కి ఈ రోజు కేవలం తన ఫామ్ హౌస్‌కు పరిమితమై రైతు సమస్యలను పట్టించుకోవడం లేదు. రైతు భూ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నాడు రైతులు తమ భూములను సవరణ చేసుకోవడం కోసం దరణి



వైబైట్ తీసుకొచ్చి తప్పులు సరి చేస్తానని ఇప్పటి వరకు ధర్నాలో పెట్టుకున్నటువంటి రైతు భూ సమస్యలను పరిష్కారం చేయలేదు. పాస్ బుక్కులు విడుదల ఇయ్యలేదు. రెవిన్యూ చట్టం అమలు చేయడం లేదన్నారు. 2006లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అటవీ భూములకు చట్టబద్దత ఇచ్చిందన్నారు. రైతు వ్యతిరేక కేసిఆర్‌ను గద్దెదించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం ఎంపిపి సౌజన్య, చాడ కొమ రారెడ్డి, తిరుపతిరెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎంపిటిసి కమలాపురం రమేష్, యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ సర్పంచి నలబోల కృష్ణయ్య, బొచ్చు చందర్, ఎంపిటిసి బుర్ర దేవేందర్, ఎండి అలీ, ఎంపిటిసి మల్లారెడ్డి, ఎల్లగొండ ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు రుద్రప్రసాద్, కొడపక్క శ్రీనివాస్, ఎంపిటిసి రజనీకాంతరెడ్డి, కుమారస్వామి, జైపాల్‌రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

*రాయపర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన అబ్బరబోయిన రమ్యశ్రీ జెఎన్‌టియు మంతిని కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతూ డిప్లామలో మెరిట్ మార్క్స్ సాధించినందుకు భారతీయ జనతా పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్‌రెడ్డి విద్యార్థినికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బరబోయిన ప్రవీణ్, సుంకరి సతీష్, భారతీయ జనతా పార్టీ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

*రాయపర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని సన్నూరు వెంకటేశ్వరపల్లి గ్రామంలో తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆరోగ్య వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ చేతనరెడ్డి (ఎండి జనరల్ ఫిజీషియన్) చేతుల మీదుగా రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చేతన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో స్థానిక సర్పంచ్ గూబ యాకమ్మ, ఉపసర్పంచ్ సునీత, గ్రామ పెద్దలు ప్రతాప్‌రెడ్డి, మెడికల్ హాస్పిటల్ యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ నరుకుటి రాము, జైనుద్దిన్, కిరణ్, కవిత, శ్రీను, సంధ్య, శృతి, రాము, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

*రాయపర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త*

18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు, ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని పేరుని రిజిష్టర్ చేసుకోవాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల పేర్లను నమోదు చేసుకునేలా విద్యావంతులు ప్రోత్సహించాలని అన్నారు. మంచి సమాజం కోసం ప్రజాస్వామ్య దేశంలో ఓటర్లు ముఖ్య భూమికను పోషిస్తారని, నాణ్యమైన ఓటును ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, స్టూడెంట్ అడ్వైజర్ బైరి సుధాకర్, గీత, మాధవి, రాజు, నాగరాజు, రాజేందర్, సోమయ్య, రాజు, శ్రీనివాస్, చారి, చాంద్రమాన్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

*రాయపర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త*

తెరాస పార్టీ భలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీలు (150 ఓటర్లకు ముగ్గురు ఇంచార్జిలను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, సర్పంచ్ లేతకుల సుమతి యాదవరెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, గ్రామ పార్టీ ఇంచార్జి కుందూరు యాదగిరిరెడ్డి, మార్గం సారంగం, పార్టీ ప్రధాన కార్యదర్శి గుడెల్లి వెంకన్న, రైతు కోఆర్డినేటర్ లేతకుల మాధవరెడ్డి, మండల రైతు డైరెక్టర్ సంధి వంశీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఆశ్రఫ్‌పాషా, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, ఉపసర్పంచ్ బాద నర్సయ్య, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, ఈదుల కంటి రవి, గుగులోతు చందునాయక్, బీమ్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి, గబ్బెట వెంకటయ్య, గబ్బెట కొమురయ్య, గాడిపెల్లి రాములు, సంకినేని ఎల్లస్వామి, గబ్బెట ప్రవీణ్, చిర్ర ఈరమ్మ, బచ్చలి యాకయ్య, సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా..సిద్ధంగా ఉండాలి

**-బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి**

*చిట్యాల, నవంబర్ 30, ప్రభాతవార్త*

రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజేపి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్రా రెడ్డిలు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశానికి ముందు పార్టీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసినా పార్టీ జెండాను వెంకటేష్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా కీర్తిరెడ్డి హజరై మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన కొనసాగిస్తున్న సిఎం కేసిఆర్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. సిఎం కేసిఆర్‌కు జ్యోతిష్యంపై అపారమైన నమ్మకం అని, ఏరాత్ర ఇప్రభుత్వాన్ని రద్దు చేస్తారో తెలియదని అన్నారు. మండలంలో బూతు స్థాయిల నుండి పార్టీని పటిష్ట పరు,ఆలని, బూత్ కమిటీలనతోనే పార్టీ అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అధికార పగ్గాలు చేపటట్టం ఖాయమని జోస్యం చెప్పారు. ఆకోణంలో పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాలెపు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శులు, వివిధ అనుబంధ మోర్చల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహ వసతి కల్పించటంలో యాజమాన్యం విఫలం

*భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*




సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియా కార్మికులకు గృహ వసతి కల్పించటంలో పూర్తిగా విఫలమయిందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. బుధవారం బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో 2001లో నిర్మించిన క్వార్టర్స్‌ను రిపేరు చేయకపోవటంతో కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్య తలేత్తుతున్నందున క్వార్టర్స్ పైన సింథటిక్ టాంక్‌లను అమర్చాలని ఐఎన్‌టియుసి ప్రతిపాదనలు చేసినప్పటికి యాజమాన్యం పట్టించుకోవటం లేదన్నారు. గత ఐదేళ్ల క్రితం చేపట్టిన క్వార్టర్స్ నిర్మాణం ఇంకా పూర్తవనందున అద్దె ఇండ్లలో జీవిస్తున్నారని, దీంతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను డబుల్ బెడ్ రూంల కోసం కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నందున అట్టి ప్రయత్నంను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, అండెం రఘుపతిరెడ్డి, నాయకులు అశోక్, బి మదుకర్‌రెడ్డి, సిరంగి రాజయ్య, బానోతు రాములు, కుదుదుల శంకర్, సంది జానార్ధన్, బండి శ్రీనివాస్, భాస్కర్, సురేందర్‌రెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

## వేజ్‌బోర్డు చర్చలను బహిష్కరించిన బీఎంఎస్

*భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*

కోలిండియా యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ బుధవారం కలకత్తాలో జరిగిన వేజ్‌బోర్డు సమావేశాలను బీఎంఎస్ బహిష్కరించిందని భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. బుధవారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలకత్తాలో 11వ వేజ్‌బోర్డు సమావేశం నిర్వహించగా కోలిండియా యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ బీఎంఎస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిష్కరించటం జరిగిందన్నారు. అంతే కాకుండా ఇతర జాతీయ కార్మిక సంఘాలు సైతం బహిష్కరించి మద్దతు పలకాలని కోరారని వెల్లడించారు. కోలిండియా యాజమాన్యం బొగ్గు గనుల కార్మికుల వేతన ఒప్పందం విషయంలో జాప్యం చేయటంతో పాటు వేతన సవరణ విషయంలో మొండి వైఖరి అవలంభిస్తున్నందున బహిష్కరించటం జరిగిందన్నారు. యాజమాన్య మొండి వైఖరికి నిరసనగా డిసెంబర్ 9న డిమాండ్స్ డే, జనవరి 27న రాంచీలో జాతీయ సంఘాలతో సమూహ సమ్మేళనం నిర్వహించి పోరాట కార్యక్రమాలను రూపొందించటం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో నాయకులు పాండాల మల్లేష్, రంగనాయకులు జనార్ధన్, ఎండి యూసుప్, రఘుపతిరెడ్డి, మొగిలి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఐదేండ్ల లోపు చిన్నారుల వికాసమే లక్ష్యం

## బల్దియా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆకర్షణీయ వరంగల్ మహానగరంలోని 5 సంవత్సరంలోపు చిన్నారుల వికాసమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. బుధవారం హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలోని స్మార్ట్ సిటి వరల్డ్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్, బల్దియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్చరింగ్ సైబర్ హుడ్ ఛాలెంట్ పట్టణ స్థాయి హన్మంతు, జిడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్యలతో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తారని 0 నుండి 5 సంవత్సరాల పిల్లల అవసరాలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. వార్షిక బడ్జెట్లో పదిశాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేయడానికి కేటాయిస్తున్నామని మహానగర



వ్యాప్తంగా నోటి ఫైడ్, నాన్ నోటిఫైడ్ స్లం ప్రాంతాలు ఉన్నాయని, కార్పొరేటర్లు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఆ ప్రాంతాల్లో గల ఖాళీ ప్రాంతాలను గుర్తించి చిన్నారుల కొరకు పార్కులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. పిల్లలే మన భవిష్యత్ని వారి అభివృద్ధికి మొదటి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమన్నారు. వారి ఆరోగ్యానికి శ్రేయస్సుకు అనుగుణంగా ఉండే వివిధ ప్రాజెక్టు ద్వారా బల్దియా అనేక రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శిశువులు, పసిబిడ్డల, సంరక్షణకు స్నేహ పూర్వకంగా మార్చడానికి దేశవ్యాప్తంగా మొదటి 10 నగరాల్లో మన నగరం నిలిచిందన్నారు.

**కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతు.....**

ఈ వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొని నగరంలో రాభోయే ప్రాజెక్టుల రూపకల్పన, అమలులోకి సహాకరించాలన్నారు. పట్టణ ప్రణాళికా విభాగం, ట్రాఫిక్, కూడా, ఇంజనీరింగ్, అధికారులకు అత్యంత ఉపయుక్తమైన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యాప్తంగా గల లేఔట్ల స్థలాల్లో 28 యూహెచ్‌సిలలో ఖాళీ స్థలల్లో పిల్లల కొరకు పార్కులను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రవీణ్య, బల్దియా, హార్టికల్చర్, టౌన్ ప్లానింగ్,



ఇంజనీరింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంక్షేమ శాఖ అటవీశాఖ, కూడా ట్రాఫిక్ పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యవసాయ భూమి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

టిపిసిసి ఆదేశాల మేరకు రైతు, వ్యవసాయ అండ్ భూమి సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రంలో నిరసన దీక్షలో భాగంగా బుదవారం హన్మకొండ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నిరసన దీక్ష అనంతరం హన్మకొండ ఆర్డీవోకి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారు మాట్లాడుతూ 2017లో భూ రికార్డుల సవరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా అధునాతననమైన పద్దతిలో సర్వే చేస్తామని రికార్డులు సవరిస్తామని ప్రతి గుంటకి భూమి హక్కు కల్పిస్తామని ధరణి పేరుతో ఒక వ్యవస్థ ప్రవేశపెట్టి భూ రికార్డులను నిర్వహించే బాధ్యత ఒక విదేశీ కంపెనికి అప్పజెప్పడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకి స్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూ సర్వేలు చేయలేదు. చట్టం తీసుకురావడానికి ఒక్క అడుగు కూడా ముందుకు





వెయ్యలేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ అయూబ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఐఎన్‌టియుసి చైర్మన్ కూర వెంకట్, ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల పురోగతిపై కేంద్ర బృందం ఆరా



## -మండలంలో ఐదు గ్రామాల్లో పర్యటన
## -ఈజీఎస్ పనులపై తనిఖీ
## -జీపీల్లో ఏడురకాల రిజిష్టర్ల పరిశీలన

శాయంపేట, నవంబరు30 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆయా గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలురకాల పనులను నేషనల్ లెవల్ మానిటరింగ్ టీమ్ సభ్యులు జక్రియ సుల్తానా, డీఆర్‌డీఓ మహబూబ్‌నగర్ సరిత, సీఈవో మేడ్చల్, నవీన్‌కుమార్, ఎంపీడీవో మెదక్ సురేందర్ డిస్ట్రిక్ ట్రైనింగ్ మేనేజర్ కరీంనగర్ టీం మెంబర్స్ బుధవారం గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. మండలపరిధిలోని శాయంపేట, పత్తిపాక, పెద్దకొడెపాక, గోవిందపురం, సింగారం గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన రోడ్డుపనులు, పల్లెప్రకృతి వనాలు, వననర్సరీలు, చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతల నిర్మాణం, కమ్యునిటి ప్లాంటేషన్, జీపీల వారీగా జాబ్‌కార్డుల అప్డేషన్, గ్రామ పంచాయతీల్లో నిర్వహించే ఏడురకాల రిజిష్టర్లు, కెనాల్ కాలువల శుభ్రత వంటి సుమారు 25రకాల పనులనుజీపీల వారిగా మండల, గ్రామస్థాయి అధికారులతో గ్రామాల్లో తిరుగుతూ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

**-పలు పనులపై ఆరా..:**

పల్లెప్రకృతి వనాలు, వన నర్సరీలు పరిశీలిస్తూ ఎంత స్థలాల్లో నిర్మాణం చేపట్టారు. ఎన్నిరకాల మొక్కలు నాటారు, మొక్కలు ఏపుగా పెరగడానికి ఏ జాగ్రత్తలు తీసుకున్నారు. వీటికి సంబంధించిన నేమ్ బోర్డును ఏర్పాటు చేశారా.? పెరిగిన మొక్కలను ఎక్కడెక్కడ నాటుతారు ఎన్ని లక్షల పనులు జరిగాయి? అనే విషయాలను అధి కారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని పూర్త య్యాయా.. ? గ్రామాలవారిగా ఉపాధిహామీల జాబ్‌కార్డులను అప్డేట్ చేస్తున్నారా..?గ్రామ పంచాయతీలో నిర్వహించే ఏడురకాల రిజిష్టర్లను పకడ్బందీగా అన్నివిషయాలను వివరాలను పొందుపరిచి రాస్తున్నారా లేదా అనేవ ఇషయాలను అడిగి పరిశీలించి తెలుసుకున్నారు.

**- ఐదుగ్రామాల్లో పలురకాల పనులు..:**

గ్రామీణాభివృద్ధి శాఖ వారు ఇచ్చిన అంశాల ఆధారంగా ప్రతీ గ్రామంలో పనులను పరిశీలించారు. పనుల వివరాలు, వాటిలో సాధించిన ప్రగతి పనుల పురోగతి, నిధుల వినియోగం, ఉద్దేశం, గ్రామపంచాయతీల సిబ్బంది పనితీరు, ఉపాధిహామీ పనుల వివరాలు, ప్రజలకు ఉపాధిహామీ పనులతో చేకూరుతున్న లాభాలు వంటి అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. వారివెంట జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో, ఎంపీడీవో, ఎంపీవో, ఈసీలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.




# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



గత మూడున్నరేళ్లుగా పనిచేస్తున్న తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు(టిపిఎస్ఎఫ్) ఫెడరేషన్ అధ్యక్షులు గౌరినేని రాజశ్వేరరావు నేతృత్వ ంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అవిరామంగా పనిచేస్తున్నారని వారి సేవలను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యూరైజ్ చేయాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి మంత్రి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నూతన విద్యావిధానంతో బడుగు బలహీనవర్గాలకు విద్యదూరం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు30 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యావిధానంతో బడుగు బలహీనవర్గాలకు విద్య దూరమయ్యేప్రమాదం ఏర్పడుతుందని ఉస్మానియా యూనివర్శిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ అమంచి నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తంచేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతన విద్యావిధానం ఓ పరిశీలన అనే అంశంపై బుధవారం కేయూలోని హిస్టరీ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్‌లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్శిటీ అధ్యక్షులు హాతీరాం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. నూతన విద్యావిధానంలో డిగ్రీని నాలుగు సంవత్సరాల కోర్సుగా ప్రవేశపెట్టడంవల్ల మల్టిపుల్ ఎగ్జిట్ ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఇది విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా డ్రాప్ అవుట్‌ను పెంచే విధంగా ఉందని, యూనివర్శిటీ గ్రాండ్స్ కమిషన్ కోరలు పీకే విధంగా ఈ నూతన విద్యావిధానం ఉందని అన్నారు. కార్యక్రమంలో యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడారు. సదస్సులో మూల వేణు, స్టాలిన్, శ్రీహిత, సాయికుమార్, నవతేజ్, అఖిల్, రోహిత్, రమతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఎం చేతులమీదుగా విద్యార్థులకు టై,బెల్టు, ఐడీకార్డుల పంపిణీ

శాయంపేట, నవంబరు30 ప్రభాతవార్త :

పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మయూరి వారి తండ్రి జ్ఞాపకార్థం పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఎం అనురాధ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా టై,బెల్టు, ఐడీ కార్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలి

### కుటీర పరిశ్రమలకు ప్రత్యేక నిధిని కేటాయించాలి

*నర్సంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*

పత్తి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ రూపకల్పనకు కృషి చేయాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. యూపిఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్నల నేతృత్వంలో బృందం సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని చేనేత జౌళి ఖాధీ కుటీర పరిశ్రమలను సందర్శించి కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పవర్ లూమ్స్ రైతులపై విధిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జీఎస్టీ ఎత్తివేయాలని కోరారు. బుదవారం పత్తి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ రూపకల్పనకు కృషి చేయాలన్నారు. చేనేత జౌళి ఖాధీ పరిశ్రమల పరిస్థితి దయనీయంగా ఉందని పాలక పార్టీలు మారిన పరిశ్రమలను మూత వేసుడే తప్ప రైతుల కార్మికుల జీవితాల్లో వెలుగు నిపింది లేదని తెలంగాణ రాష్ట్రంలో వరి తర్వాత పత్తి ప్రధాన పంటగా నెలకొన్నదని అంతర్జాతీయ మార్కెట్లో పత్తికి మంచి డిమాండ్ ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో పత్తి ఆధారిత పరిశ్రమ నెలకొల్పి జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పైగా రైతులు పండించిన పంటల ఉపకరణాలకు సైతం జీఎస్టీ విధించి మరింత భారం మోపి ఉన్న వ్యవసాయాన్ని దివాలా తీర్చడానికి యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో ప్రత్యేక నిధిని కేటాయించి అధునాతన పరిశ్రమలను నెలకొల్పాలని కోరారు. అందుకోసం రైతు కార్మిక ప్రజసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపిఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, ప్రజా సంఘాల నాయకులు కొండ దినేష్, రాపెల్లి మధు, తిరుమల జనార్ధన్, రాజుల విటల్, వేముల వేణు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ వర్ధంతిని విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంటరాని తనం నిర్మూలన కర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీల్లో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 6న ఆ మహనీయుని వర్ధంతిన పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఐదో తేదిన అంబేద్కర్ చరిత్రపై వ్యాసరచన, ప్రకృత్య పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు జ్ఞాపకతో పాటు ఘనంగా సత్కరించడం జరుగుతుందని ఈ వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పాఠశాల ఆవరణంలో ధాన్యం రాశులు

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

### పట్టించుకోని అధికారులు

*చెన్నారావుపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*



విద్యార్థులంతా ఆడుతూ పాడుతూ ఉండాల్సిన పాఠశాల ఆవరణం మొత్తం ధాన్యం రాశులతో నిండిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలోని బోజర్చు గ్రామంలో నెలకొంది. గత కొద్ది రోజుల నుండి వరి కోత పనులు మొదలయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలు గ్రామానికి దూరంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాంటిది గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో ప్రారంభించారు. దీంతో రైతులంతా పండించిన వరి ధాన్యాన్ని ఆవరణం మొత్తం రాశులుగా ఆరబోశారు.

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు.... కాగా ప్రశాంతంగా కొనసాగాల్సిన పాఠశాల ఆవరణం నిత్యం ధాన్యం రాశులు కొనుగోలు కార్యక్రమాలతో చిత్తడిగా మారిపోయింది. ట్రాక్టర్లు, ఇతర యంత్రాలన్ని పాఠశాల ముందే నిలిచి ఉంచారు. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము, దూళి గదుల్లోకి రావడమే కాకుండా చదువులకు సైతం ఆటంకం కలుగుతుందని వారు పేర్కొంటున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సింది పోయి ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్నారంటున్నారు. ఇప్పటికైనా దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం....కాగా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక గ్రామపంచాయతీదే అని ఇన్చార్జి ఎంఇవో రత్నమాల ప్రభాతవార్తతో పేర్కొంది. దుమ్మూదూళి రాకుండా, చదువులకు ఇబ్బందులు కాకుండా తగిన ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల పూజలు

*నర్సంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయంలో బుదవారం దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 22వ (ద్వివింశతి) మండల పూజ మహోత్సవంలో 15వ రోజు సందర్భంగా అన్నదాతలు ఓంసాయి రియల్ ఎస్టేట్ బిల్డర్స్ నర్సంపేట, ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్స్ నర్సంపేట, కాశిడి రమణారెడ్డి అరుణ, మీడియాలవు మల్లారెడ్డి సత్తమ్మ కొండపర్తి రవికుమార్ రమ్యకృష్ణలు ఆలయం నుండి నూతన వస్త్ర స్వీకరించి 18 మెట్లపై జ్యోతి వెలిగిస్తూ అన్నదాతల నామ గోత్రాలపై అర్చనలు చేయగా మాలాధార స్వాములు శరణు గోషలు భక్తి గీతాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, భూపతి లక్ష్మీనారాయణ, దోమగుంట్ల నదందయ్యస్వామి, శింగిరికొండ వేణుగోపాల్‌గుప్తా, భీరం రవీందర్‌రెడ్డి, కే.భరత్, పుల్లూరి కపిల్‌స్వామిగౌడ్, పాలడుగుల రాంబాబు, శ్రీనివాస్, నాళం విజయ్‌కుమార్, గందే సంజీవరావు, మిడిదొడ్డి బాబురావు, పూల శ్రీధర్‌లతో పాటు గురుస్వాములు, ఆలయ అర్చకులు గుమస్తా దేశి రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 30, ప్రభాతవార్త*

.మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ నాగరాజు అన్నారు. మండలంలోని తొగర్రాయి హాస్కూల్లో ఇన్నర్ విల్ క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో బుదవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువుపైన దృష్టి పెట్టవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయుడు బోగోజు నాగేశ్వరచారి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు భార్గవి, లావణ్య, ఉపాధ్యాయులు సారయ్య, సుశీల, రఘు, గుర్మత్, కౌర్ తదితరులు పాల్గొన్నారు.




## లింగాపురంలో పౌరహక్కుల దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని లింగాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుదవారం పౌరదినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక గ్రామ సర్పంచ్ తొప్పెట రమేష్ అధ్యక్షతన చేపట్టిన ఈ వేడుకల్లో డిప్యూటి తహసీల్దార్ గద్ద మధుసుదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలనిలో వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లను నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, మేగ్యతండా పాఠశాలకు పక్కా భవనం కమ్యూనిటి భవనం, నిరుపేద దళితులకు మూడు ఎకరాల స్థలంతో పాటు డబుల్‌బెడ్‌రూమ్‌లు కల్పించాలని స్థానికులు పేర్కొన్నారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ మాట్లాడుతూ స్థానికులు ఇచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. అలాగే ప్రజలు పౌర హక్కులపై అవగామన పెంచుకోవాలన్నారు. రాజ్యాంగం ప్రకారం వచ్చే హక్కులను, విధులను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పసునూటి రమేష్, ఆర్ఐ స్వామి, పాఠశాల హెచ్ఎం మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి సునిత, వార్డు సభ్యులు అజ్మీర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాలి

*చెన్నారావుపేట, నవంబర్ 30, ప్రభాతవార్త*



బూత్ లెవల్ నుండి పార్టీ అభివృద్ధికి బిజెపి నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని ఆ పార్టీ మండల ఇన్చార్జి గటిక అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక కట్టయ్యపల్లిలో గురువారం బిజెపి బూత్‌లెవల్ శక్తి ప్రోగ్రామ్ ఇంచార్జిల సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పాటు అయ్యాయన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మనం ముందుకు సాగాలన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు నాయకులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కన పెట్టి పార్టీ పటిష్టం చేయాలన్నారు. సమర్థవంతంగా పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, దళిత మోర్చా, మైనార్టీ మోర్చా అధ్యక్షులు రామగిరి లక్ష్మణ్, ఎండి.పాషా, బ్రహ్మచారి, అల్లాడి వెంకటనారాయణ, కోరె మల్లయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నెక్కొండ, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని నాగారం గ్రామ వీఆర్ఏ తెప్ప బాబన్న ఆర్థిక పరిస్థితి బాగలేక అనారోగ్యంతో మృతిచెందారు. ఇతనికి భార్య తెప్ప నవీన, వయసు 22 ఇద్దరు ఆడపిల్లలు, ఇందు(7), సహస్యశ్రీ(4), 9 నెలల కుమారున్ని చేసి ఆవేదనకు గురైన తోటి వీఆర్ఏలు ఒక లక్ష రూపాయలు చిన్న పాప సహస్యశ్రీ(4) పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జేఏసీ చైర్మన్ రాపోలు నర్సయ్య, మహబూబాబాద్ జిల్లా జేఏసి చైర్మన్ బెజ్జం భరత్, వరంగల్ జిల్లా కో కన్వీనర్ కర్రకంటి రాజేష్, మండల అధ్యక్షులు సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, సహారా, అశోక్, మధు, రాజు, రాంచంద్రు, సారంగపాణి, కుమార్, వివేక్, ప్రభాకర్, మంగిలాల్, ఎర్రయ్య తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న ఆదివాసి ఉపాధ్యాయుడు

**పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష ప్రధానకార్యదర్శి**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలతో పావులు కదుపుతున్న వైనం**

**పీఆర్టీయు టిఎస్ ఆధ్వర్యం లో పల్లాకు వినతి పత్రం**

**రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మంత్రి హరీషరావు దృష్టికి**

**సిఎం కేసిఆర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు రంగం సిద్ధం**

*ములుగు, నవంబర్ 30, ప్రభాతవార్త :*
ములుగు జిల్లా తాడ్వాయి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన కోయ గిరిజనుడు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు ఆయన గత కొద్ది రోజుల నుండి పీర్టీయు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు కాటెపల్లి జనార్ధన్ రెడ్డి, కూర రఘోత్తం రెడ్డిల సహకారంతో ఆయన టిఆర్ఎస్ అగ్రనేతలను కలుస్తున్నారు. ఇటీవల గజ్వేల్‌లో జరిగిన పీఆర్టీయుటిఎస్ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ములుగు ఎమ్మెల్యే టికెట్ కోసం పీర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకత్వం సైతం పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తుంది. టికెట్ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు విన్నవించి ములుగు ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, 36 సంవత్సరాల సర్వీసు కలిగిన ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయునికి ఎలాగైనా టికెట్ ఇప్పించాలనే యోచనలో రాష్ట్ర నాయకత్వం ఉన్నట్లుగా తెలిసింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన పాయం మానేశ్వర్ రావు ఎంఏ, బిఈడి వరకు చదువుకొని 1986 వ సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. జిల్లాలో సుధీర్ఘ కాలంగా పనిచేసిన ఆయన వృత్తిరీత్య ఉపాధ్యాయుడైనప్పటికీ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యమనేత కేసిఆర్ చేపట్టిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో మానేశ్వర్ రావు కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ధూం ధాం, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గతంలో కూడా ఆయన తనకు టికెట్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరాలని అనుకొని సిట్టింగ్‌లకే ఎమ్మెల్యే టికెట్ అనడంతో వెనక్కి తగ్గాడు. ప్రస్తుతం కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి సిట్టింగ్‌లకే టికెట్ అన్నప్పటికీ ములుగు ప్రాంతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండటంతో తనకు టికెట్ వస్తుందనే యోచనలో ఉన్నారు. తన 36 ఏళ్ల సర్వీసులో ఎంతో నిబద్ధతతో పనిచేయడం, ఎంతో మంది విద్యార్థులకు బోధన చేసి ఉత్తములుగా తీర్చిదిద్దారు. ములుగు నియోజకవర్గం లోని పాఠశాలల్లో చదువు తున్న ఆదివాసీ బాలికలకు ప్రభుత్వం కరాటే శిక్షణ నిర్వహిస్తున్న సమయంలో మానేశ్వర్ రావు గోవిందరావుపేట మండలంలో కరాటే పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని నింపారు. అడవులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీ గిరిజనుల హక్కులను కాపాడేందుకు ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని తనవాణి వినిపించారు. ఓ వైపు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తునే పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పీఆర్టీయు సంఘంలో మొదటి నుండి ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేశారు. 2003 నుండి 2013 వరకు పది సంవత్సరాలుగా తాడ్వాయి పీఆర్టీయు మండల ప్రసిడెంట్‌గా, 2013 నుండి ఇప్పట వరకు పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పనిచేస్తూ సంఘ సభ్యులకు సేవలందిస్తున్నారు. అలాగే ఆదివాసీ కోయ గిరిజనుల అభ్యున్నతి కోసం తనవంతుగా కృషి చేయడం, జిల్లాలోని తాడ్వాయి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు ప్రాంతాలలో పలువురితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆదివాసీ యూనియన్ తుడుం దెబ్బ సంక్షేమ పరిషత్, ఆదివాసీ కోయదొరల సంఘం, ఆదివాసీ మన్యసీమ సంఘం, ఆదివాసీ స్టూడెంట్ గా ములుగు ప్రాంతంలో ఆదివాసీల సామాజిక, ఆర్థిక న్యాయం కోసం, వారిలో ఆదివాసీ చట్టాలైన జీఓ. నెం. 3, 1/70 పీసా చట్టంపై అవగాహన కల్పించడం, హక్కుల సాధన కోసం ఆయన కృషి చేసినట్లు సంఘం బాధ్యుల ద్వారా పల్ల రాజేశ్వర్ రెడ్డికి తెలియజేశారు. అలాగే 1988 వ సంవత్సరం నుండి ఈ రోజు వరకు మేడారం లో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా చిలుకల గుట్ట నుండి అమ్మవారిని గద్దెకు తీసుకురావడంలో చురుకుగా పాల్గొంటున్నారు. ములుగు ఎమ్మెల్యే నియోజకవర్గం గిరిజనులను రిజర్వేషన్ కావడంతో ఎలాగైనా పీఆర్టీ యుటిఎస్ సంఘం ఆధ్వర్యంలో తాను టికెట్ సాధించాలనే తలంపులో పాయం మానేశ్వర్ రావు ఉండటం అటు ఉపాధ్యాయ సంఘం ఇటు ఆయన సన్నిహితుల్లో చర్చగా మారింది.







# చిత్రలేఖనంలో ఈ విద్యార్థి ప్రభాంజనమే...!!

**-ఢిల్లీ అంతర్జాతీయ పోటీల్లో విద్యార్థులకు బంగారు పథకాలు**

**-ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 176 హై స్కూల్ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనే**

**-రాష్ట్ర స్థాయిలో ఘనకీర్తి చాటిన పసర హై స్కూల్ విద్యార్థులు**

**-ఢిల్లీ ఆటలో డిది మంజూషికి వెండి పథకం**

**-అంతర్జాతీయ స్థాయి చిత్రలేఖనంలో కీర్తి ప్రతిష్టలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*
చిత్రలేఖనం పోటీల్లో ఈ విద్యార్థి ప్రభంజనం సృష్టించాడు. మారుమూల గ్రామానికి చెందిన దిడి మంజూష్ వెండి పథకం సాధించాడు. అభివృద్ధికి అమాడ దూరంలో గల కాటాపురం గ్రామస్తులు దిడి మల్లయ్య, మాధవిలకు కుమారుడు, కూతురు ఇద్దరు కూడా ప్రతిభ వంతులుగా ఎదుగుతున్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటపురంకు చెందిన ఈ విద్యార్థి పసరలోని ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్నాడు. చిత్రలేఖనం, ఆన్లైన్ పోటీలను వారం రోజుల క్రితం ఢిల్లీలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గాను పసర హైస్కూల్లో చదువుతున్న పన్నెండు మంది విద్యార్థులు పాల్గొని బంగారు, వెండి పథకాలను సాధించారు. దిడి మంజూష్ విద్యాతోపాటు చిత్రలేఖనంలో అందవేసిన చేయిగా ప్రతిభను కనబరుస్తున్నాడు. హైస్కూల్ హెడ్ మాస్టర్ గొల్లి దివకర్ తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఎనిమిది రాష్ట్రల నుంచి 176 హైస్కూలకు చెందిన విద్యార్థులు ఈ చిత్రలేఖనంలో పాల్గొని ప్రథమ స్థానం గెలుపొందారు. రాష్ట్ర స్థాయి బృందం అధికారులు ఈ విద్యార్థిని అభినందించారు. ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థికి మారింత చెయుత ఇచ్చి ఇంక ముందుకు పోయే విధంగా ప్రభుత్వం అదుకోవాలి. పేద కుటుంబంలోని విద్యార్థులు చిత్రలేఖనంలో బంగారు, వెండి పథకాలను పొందాడం అభినందనియమని అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు, మండల అభివృద్ధి అధికారులు ప్రశంసించారు.



# ములుగు వార్త

# వైఎస్ షర్మిలమ్మపై కేసిఆర్ ప్రభుత్వ దమనకాండ

**ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, నవంబర్ 30, ప్రభాతవార్త :*
ప్రజాప్రస్థాన పాదయాత్రలో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎంపీల అవినీతిని బయటపెడుతున్న



వైఎస్ఆర్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ షర్మిలమ్మపై కేసిఆర్ ప్రభుత్వం ధమన కాండను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. అలుపెరగకుండా 3500 కిలో మీటర్ల పాదయాత్ర పూర్తిచేసి నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర జరుగుతున్న నేపథ్యంలో షర్మిలమ్మ కాన్వాయ్ పై దాడి చేడయం హేయమైన చర్య అని ఆయన అన్నారు. అలాగే హైదరాబాద్‌లో జరిగిన ఘటనతో వైఎస్ఆర్ పార్టీ అదరదు బెదరదని తెలపారు. తెలంగాణ ప్రజల ధైర్యం, తెగువను గుండెల నిండా నింపుకుంటూ ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వైఎస్ఆర్‌టిపీ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్, ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, సీనియర్ నాయకులు పావురాల బిక్షపతి, వెంకటాపురం నాయకులు చేను నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు, జ్యూట్ బ్యాగుల పంపిణీ

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**మున్సిపల్ కమీషనర్ విఆర్ఎస్ భూక్య దేవ్‌సింగ్**

*ములుగు, నవంబర్ 30, ప్రభాతవార్త :*
పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యతని మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) భూక్య దేవ్ సింగ్ అన్నారు. ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెం గ్రామంలో బుధవారం నిరుపేదలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. చలికాలంలో నిరుపేదలు కంటి నిండా నిద్రపోవాలనే సంకల్పంతో 40 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొనా న్నరు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ప్రజలకు అందజేస్తూ సుమారు 200 మందికి జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, సేవాలాల్ సేన ములుగు జిల్లా అధ్యక్షులు బాదావత్ రాజ్ కుమార్, గ్రామ యూత్ సభ్యులు శ్రీకాంత్, శ్రావణ్ కుమార్, గణేష్, తేజ, ఆనంద్, వంశీ, ప్రసాద్ లతో పాటు దాదాపు 200 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మినీ మేడారం... కుదిరిన మూహుర్తం!!

వచ్చే ఏడాది ఫిబ్రవరి 1,2,3,4 తేదిల్లో వెల్లడి

దేవాదాయ ఈవో ద్వారా ప్రభుత్వానికి తెలిపే

సమ్మక్క సారక్క పూజర్ల సంఘం ఆధ్వర్యంలో పూజర్ల సమావేశం

పూజర్ల సమస్యలను పట్టించుకోవాలి

భక్తులకు సౌకర్యాల కల్పించాలి

బుధవారం నుంచి శనివారం దాకా పూజ కార్యక్రమాలు

మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని పండుగ నిర్వహణ






**తాడ్వాయి, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంగా వెలసిల్లుతున్న భక్తులకు కొంగు బంగారమైన మేడారం జాతర ఎంతో వైభోవంగా నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 1,2,3,4 తేదిలలో నాలుగు రోజులపాటు వైభోవంగా నిర్వహించేందుకు మీని మేడారం జాతరను తేదిలను వెల్లడించారు. మేడారంలోని గద్దాల ఆవరణలో దేవాదాయ శాఖ ఆఫీసులో సమ్మక్క సారలమ్మ పూజర్ల సంఘం ఆధ్వర్యంలో పూజర్ల సమావేశం నిర్వహించారు. పూజర్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జోగ్గారావు జాతర నిర్వహించే తేదీలను వెల్లడించారు. పూజర్లతో ఈ విషయాన్ని చర్చించి నిర్ణయం తీసుకున్నారు. జాతర తేదిల ప్రకటన పత్రాన్ని ఈవో రాజేందర్ ద్వారా జిల్లా కలెక్టర్ కృష్ణ అదిత్యకు ప్రభుత్వ సీఎస్ సొమేష్ కుమార్‌కు దేవాదయ వాఖ కమిషనర్‌కు పంపిచారు. ఇదే పత్రాన్ని విలేకర్లకు వెల్లాడించారు. ఈ సందర్భంగా జోగ్గారావు మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే మీని మేడారం జాతరను ఎంతో వైభోవంగా నిర్వహించాలని కోరారు. ప్రతి రోజు వేలది మంది భక్తులు వస్తుండగా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భక్తులకు తగిన సౌకర్యాల కల్పించాలని కోరారు. ఫిబ్రవరి మొదటి వారం నిర్వహించే మీని మేడారం జాతర మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం నుంచి శనివారం దకా నాలుగు రోజులపాటు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం కూడా తగిన విధంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజర్లు మునేందర్, కృష్ణ, స్వామి, వసంతరావు, సిద్ధబోయిన అరుణ్, అనిల్‌కుమార్, సురేందర్, లక్ష్మణరావు, సమ్మయ్య, కొక్కెర రమేష్, దాసరదం ప్రభాకర్, పాపరావు, సారలమ్మ పూజర్లు కాక సరయ్య, కిరణ్, శ్యామ్, అమృత, అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన బోజరావు, వెంకటేశ్వర్లు, జానర్ధన్ శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ క్లీన్,గార్బేజ్ లిఫ్టింగ్ క్రమం తప్పకుండా చేయాలి

**పోచమ్మమైదాన్, నవంబర్ 30, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆదేశాల మేరకు డ్రైనేజీ కాలువలు, శానిటేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు, వాతావరణ మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ప్రభవిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున డివిజన్ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని కాలనీలలో దోమల మందును, వీధులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బల్దియా అధికారులను ఆదేశించడం జరిగింది. స్థానిక కార్పోరేటర్ సూచనల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్ శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కొత్తవాడ, మర్రి వెంకటయ్య కాలనీ, రఘునాథపురి, సెకండ్ బ్యాంక్ కాలనీలతో పాటు పలు కాలనీలోని రోడ్ల పక్కన చెత్త కుప్పలను డ్రైనేజీ కాలువలలో నిలిచి ఉన్న వ్యర్థాలను



తీయించి గార్బేజీ లిఫ్టింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ గోల్కొండ కుమారస్వామి, శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీలో నలుగురికి చోటు

**భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త**

ఏఐటియుసి రాష్ట్ర కమిటీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నలుగురికి స్థానం కల్పించారు. నవంబర్ 27,28, 29 తేదీలలో యాదగరిగుట్టలో ఏఐటియుసి 3వ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కొరిమి రాజ్‌కుమార్, మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

## మండలంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**గణపురం, నవంబర్ 30, ప్రభాతవార్త**

మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా మండలంలోని ప్రధాన రహదారుపలై వాహనాలను గణపురం ఎస్ఐ అభినవ్ ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. బుధవారం బుద్ధారం ములుగు రహదారిపై వెళ్తున్న వాహనాలను పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తుల నుండి వివరాలు సేకరించారు. ఈతనిఖీల్లో పోలీస్ సిబ్బంది నేతాజీ, సతీష్ తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికునికి గాయాలు

**రేగొండ, నవంబర్ 30, ప్రభాతవార్త**

తాటి చెట్టుపై నుండి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన రేగొండ మండంలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన శ్రీపతి చంద్రమౌళి అనే గీత కార్మికుడు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారడంతో తాటిచెట్టుపై నుండి జారిపడ్డాడు. తీవ్ర గాయాలైన చంద్రమౌళిని హుటాహుటిన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు భార్య స్వరూప, గ్రామస్తులు తెలిపారు.

## సూపర్‌వైజర్ వసంతకు ఆత్మీయ సన్మానం

**చిట్యాల, నవంబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంతను సిడిపిఓ అవంతి, సర్పంచ్ భాస్కర్, సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సూపర్‌వైజర్ పోస్టుల్లో నూతనంగా వసంత సూపర్‌వైజర్‌గా ఎన్నికయ్యింది. ఈమేరకు వసంతను బుధవారం సన్మానించి, అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేసిన సేవలను కొనియాడారు.

## టిఎన్‌జివో కార్యాలయ భవనంను ప్రారంభించిన ఎంఎల్ఎ

**భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నూతన భవనంను బుధవారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివో జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ అద్యక్షత వహించగా కేంద్ర సంఘం అద్యక్షుడు మామిళ్ల రాజేందర్, కారం రవీందర్‌రెడ్డి, రాయకంటి ప్రతాప్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, స్టేట్ అసోసియేట్ ప్రసిడెంట్ కోలా రాజేష్‌కుమార్ పాల్గోన్నారు.

## డిపోను సందర్శించిన రీజినల్ మేనేజర్

**కోల్‌బెల్ట్, నవంబర్ 30, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్‌డిపోను నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రీజినల్ మేనేజర్ శ్రీలత ప్రారంచారు. డిపోను పరిశీలన చేసిన రీజినల్ మేనేజర్ శ్రీలత భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్నలతో పాటు ఇతర ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.

## జిల్లా వ్యాప్తంగా రెండవ విడత కంటివెలుగు ప్రారంభం

**– జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్**

**మహబూబాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:**



జిల్లాలో రెండవ విడత కంటివెలుగు వెలుగు పథకాన్ని జనవరి 18 2023న ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్‌రాజ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 38 బృందాలతో కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావల్సిన సామాగ్రితో పాటు సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కంటి ఆపరేషన్లు అవసరమైతే నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, సబ్‌సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలో చేపడతామన్నారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపీటీసీలు

స్పందించిన కలెక్టర్

అంతర్గత రోడ్లు మంజూరుకు హామీ



**ఏటూర్‌నాగారం, నవంబర్ 30 , ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండలంలోని ఎంపీటీసీలు బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్యను కలిసి ఎంపీటీసీల పరిధిలోని అంతర్గత రోడ్ల మంజూరు, మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామంటూ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఎంపీటీసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, రామన్నగూడెం ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీసీల ఫోరం అధ్యక్షులు కోట నర్సింహులు, జాడి లక్ష్మీ నారాయణ, పర్వతాల భరత్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, లక్ష్మీపురం సర్పంచ్ కొట్టె ఉమా మహేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్



**మామునూర్, నవంబర్ ప్రభాతవార్త 30:**

వరంగల్ కార్పోరేషన్‌లోని 43 వ డివిజన్ మామునూర్ గ్రామం నందు వర్దన్న పేట శాసన సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ సహాయ సహకారాలు ఆదేశానుసారం స్దానిక కార్పోరేటర్ ఈదురు అరుణవిక్టర్ ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయలతో మాల కమ్యూనిటి హాల్ నిర్మాణము కొరకు కొబ్బరికాయ కొట్టి శంకుస్దాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు అక్కపెల్లి స్పందన్ గౌడ్, కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పవన్, ఉద్యమకారులు ఈద ప్రభాకర్ జయ శంకర్, ముత్తారెడ్డి, డివిజన్ మహిళ ఉపాధ్యక్షురాలు వడ్డేపల్లి విక్టోరియా, సింగారపు భాగ్య అనంత్ మాల కమిటీ పెద్దలు నాయకులు జి డబ్ల్యూ ఎం సి ఏ ఈ వర్క్ ఇన్సెపెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల దశే యువతకు కీలకం



ఇంటర్ కళాశాల విద్యాధికారి ఎ. గోపాల్

హసన్‌పర్తి ప్రభాతవార్త నవంబర్ 30: కళాశాల రోజుల్లో నేర్చుకున్న చదువు సంస్కారం భవిష్యత్తులో కీలకమని హన్మకొండ ఇంటర్ కళాశాల విద్యాధికారి ఎ.గోపాల్ అన్నారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ బి.సునీత అధ్యక్షతన ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి ఎ.గోపాల్ పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ చదివే రోజులు జీవితంలో ఆహ్లాద కరంగా కొనసాగాలని ఫ్రెషర్స్ డే అంటేనే కొత్తగా కళాశాలకు వచ్చే విద్యార్థులను ప్రేమతో అహ్వానించాలని గత సంవత్సరం మీరు కూడా ఫ్రెషర్స్ అని గుర్తుంచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విసిష్ట అతిథులుగా ప్రిన్సిపాల్ సంఘం రాష్ట్ర సెక్రటరీ ఎస్. ధర్మేంద్ర, ప్రభుత్వం జూనియర్ కళాశాల సంఘం రాష్ట్ర సహధ్యక్షులు ఈ శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ వృత్తి విద్య కళాశాల ప్రిన్సిపాల్ పి.దివాకర్, కళాశాల అభివృద్ధి కమిటీ కోశాధికారి చాకిలం రాజేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కుమార్, అధ్యాపక బృందం కె. పద్మ, ఎం. కుమార్, జి. చావ్లా, డా. ఎల్ కొమురా రెడ్డి, డి.రఘురామ్, ఇ. హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను చితకబాదిన ప్రిన్సిపల్





**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**

ముల్కనూర్ ఆదర్శపాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపల్ చితకబాదారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ పదో తరగతికి చెందిన విద్యార్థులను ప్రిన్సిపల్ చితకబాదడంతో కూర్చోలేని పరిస్థితిలో విద్యార్థులుండడంతో ముల్కనూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చి ప్రాథమిక చికిత్స చేయించడం జరిగింది. ప్రిన్సిపల్ బాదుడుకు గాయపడిన విద్యార్థులు హరీష్, చరణ్, రామ్ చరణ్, శ్రావణ్, ఫరూక్ అబ్దుల్లా, నాగచైతన్య, అక్షిత్, సాధిక్, గాయపడిన విద్యార్థులు యూనిఫామ్ షూస్ లేకుండా వస్తే రూ. 20/- ఫైన్‌తో పాటు ప్రిన్సిపల్ ప్రణయ్ కుమార్‌ను వివరణ కోరగా స్కూల్ యూనిఫామ్ షూస్ సరిగా లేనందున విద్యార్థుల మధ్య క్రమశిక్షణ అదుపుతప్పడంతో కొట్టవల్సి వచ్చిందన్నారు. కొందరు విద్యార్థులు యూనిఫాం లేకుండా స్కూల్‌కు వచ్చి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడంతో విద్యార్థులు క్రమశిక్షణ సక్రమంగా ఉండాలని విద్యార్థులను కొట్టడం జరిగిందన్నారు.

## వైఎస్ షర్మిల ఉద్యమకారులను విమర్శించడం సిగ్గుచేటు

**చేస్తున్నది పాదయాత్ర కాదు దండయాత్ర -నగర మేయర్ గుండు సుధారాణి, ఉప మేయర్ రిజ్వానా షమీం సుల్తానా**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కుటుంబం నుంచి వచ్చిన వైఎస్ షర్మిలకు తెలంగాణ ఉద్యమకారులను విమర్శించే నైతిక హక్కులేదని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం సుల్తానా మసూద్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైఎస్ షర్మిల పాదయాత్రల పేరుతో పర్యటిస్తూ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అంతేకాకుండా ఉద్యమకారులపై అనుచిత వ్యాఖ్యలు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడ్డి కిరాయి గుండాలతో పాదయాత్ర పేరిట తెలంగాణలో ప్రజల మధ్య చిచ్చు పెట్టడం సరైనది కాదని హితవు పలికారు. సీఎం కేసీఆర్‌ను గాని, శాసన సభ్యులను, ఉద్యమకారులను కానీ విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వరంగల్ జిల్లా బీజేపీకి షాక్

**గులాబీ గూటికి బీజేపి సీనియర్ నాయకులు**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో బీజేపికి గట్టి షాక్ తగిలిందని, బీజేపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాల వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బీజేపి విధి విధానాలు నచ్చక, వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తిరుగులేని పటిష్టమైన నాయకత్వం, ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపి పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడు, ఆ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించిన నాయకుడు కొప్పుల శ్రీనివాస్, వారి కుమారుడు తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గందె నవీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంప్ ఆఫీస్‌లో వారికి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ సురేష్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుని కుటుంబానికి అండగా జిల్లా నాయకులు

**భీమదేవరపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త**



కొత్తపల్లి గ్రామంలో కార్మికుడి కుటుంబానికి అండగా జిల్లా కార్మిక నాయకులు సహాయం చేశారు. బుధవారం ఇటీవల కొత్తపల్లి గ్రామంలో శివా సదానందం నిర్మాణ కార్మికుడు మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి జిల్లా కార్మిక నాయకుడు వనపర్తి రాజ్ కుమార్ 50 కిలోల బియ్యం రెండు వేల ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో ఒగ్గు కళాకారుల సమావేశం

**ఎల్కతుర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల పరిధిలోని ఒగ్గు కళాకారుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కళాకారుల మండల ఇంచార్జ్ రేణిగుంట్ల సాంబయ్య మాట్లాడుతూ ఒగ్గు కళాకారులకు రూ. 10లక్షలు ఇచ్చి ఆదుకొని కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఒగ్గు కళాకారులు కామెర లక్ష్మణ్ అల్లి రమేష్ అల్లి చంద్రయ్య, అల్లి రాజ్ కుమార్, ముద్రబోయిన భక్కయ్య, వంగ దేవేందర్ అంబాల చిన్న ఎల్లయ్య గడ్డం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ బాధితులను ఆదరిద్దాం ఏయిడ్స్ రోగాన్ని నిర్మూలిద్దాం

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్**

**వరంగల్,నవంబర్ 30, ప్రభాతవార్త :**

ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్బంగా ఎయిడ్స్ బాధితులను ఆదరిద్దాం ఎయిడ్స్ రోగాన్ని నిర్మూలిద్దాం అని ఏవివి ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అక్రమ లైంగిక సంబంధాల ద్వారా, కలుషిత సూదుల ద్వారా, కలుషిత రక్తదానం ద్వారా హెచ్ఐవి పాజిటివ్ తల్లినుండి బిడ్డకు మాత్రమే వస్తుందని అన్నారు. ఏయిడ్స్ గ్రస్థులను పట్టుకున్నా ముట్టుకున్నా వారితో కలిసి జీవించినా, వారు వాడిన వస్తువులు వాడిన వారితో సహజీవనం చేసిన ఈ వ్యాధి రాదని అన్నారు. హెచ్ఐవి పాజిటివ్ అన్ని దీర్ఘవ్యాధుల వలె ఇది కూడా ఒకటని వారికి సహయ సహకారలు అందించవలసిన అవసరమే ఎంతైనా ఉందని విద్యార్థుల చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా నోలవ్ నోసెక్స్ బిఫోర్ మ్యారేజ్ ఓన్లీ టార్గెట్ అని సూచించారు. ఎయిడ్స్ ని వ్యతిరేకిస్తాం వ్యాధిగ్రస్తులను అదదిస్తాం అనే నినాదంతో 67 ఫీట్ల రెడ్‌రిబ్బన్ తో మాస్కులతో వినూత్నంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. బుజంధర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిత్య సదా హోమేరా, కార్తికేయ, ఎండి అహ్మద్ పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మేల్యే అరూరి

**హసన్‌పర్తి, నవంబర్ 30 ,ప్రభాతవార్త:**

హసన్‌పర్తి మండల కేంద్రంలోని గౌడ సంఘం అధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ సహిత జమదగ్ని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెరాస పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ హోమం స్దాపనలు అగ్ని, ప్రతిష్ట, యంత్రశుద్ధి స్ధాపిత దేవతాహవనం, హరతి మంత్ర పుష్పాం, విగ్రల శోభయాత్ర స్థాపిత దేవతా పూజ, జలాధివాసం, హరతి, మంత్రపుష్పం, అవధారములు, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ గౌడ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్టలో పాల్గొనడం అదృష్టంగా ఉందని ఆతల్లి అందరిని చల్లగా చూడాలని అన్నారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు వల్లాలయాదగిరి గౌడ్, అధ్యక్షుడు వల్లాల గణేష్ గౌడ్, కార్యదర్శి మడ్డి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోనగాని రఘుపతి గౌడ్, దొనికల సారంగపాని గౌడ్, వల్లాల బోనగానిచిన్న సాంబయ్య గౌడ్, బోనగాని చిన్న కుమారస్వామి గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, వల్లాల రమీందర్ గౌడ్ స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గౌడ్ సంఘ కులస్థులు పాల్గొన్నారు.






# రైతుల సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ప్రధాన లక్ష్యం

## -టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

***జనగామ టౌన్, నవంబరు30 ప్రభాతవార్త :***

రైతుల సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ప్రధాన లక్ష్యం అని టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ, రైతుబీమా, రైతుబంధ్, ధరణి పోర్టల్ మీద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం పోరుబాటగా జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కలెక్టర్ కార్యాలయం వరకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య కార్యాలయంలో లేకపోవడంతో అసహనం వ్యక్తంచేసి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌కి వినతిపత్రం అందచేశారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య విలేకరులతో మాట్లాడుతూ సీఎం ప్రజల ఆస్తుల వివరాలను ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేశారని విమర్శించారు. 24లక్షల ఎకరాల భూముల వివరాలు ధరణిలో కనిపించడం లేదని, తక్షణమే భూసమస్యలను పరిష్కరించాలని, ధరణితో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొట్టకొడుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. పోడుభూముల పట్టాలు ఇవ్వకుండా కమిటీలతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో అప్పులేని రైతు లేడని, ఎరువులు విత్తనాలపై సబ్సిడీలు లేవని, కౌలురైతును రైతే కాదంటున్నారన్నారు. వరికి కనీస మద్దతు ధరకూడా దక్కడం లేదని, తాలు తరుగు తేమ పేరుతో రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్ ఎమ్మెల్యేల కొనుగోళ్లం అంశంతో ప్రజాసమస్యలు చర్చకు రాకుండా పక్కదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతుసమస్యలపై ధర్నా..:**

**-పాలకుర్తి..:**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. రైతుల రుణమాఫీ హామీ వెంటనే అమలు చేయాలని, కౌలురైతు చట్టం అమలుచేయాలని, పోడురైతులకు పట్టాలు ఇప్పించాలని, ధరణి పోర్టల్‌ను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. తక్షణమే భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు భాస్కర్, టీపీసీసీ నాయకులు సోమేశ్వర్‌రావు, రఘు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్రిష్ణమూర్తి, సురేష్, ప్రభాకర్, సురేష్, సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణలోని ప్రతీ గ్రామం అభివృద్ధి

***బచ్చన్నపేట, నవంబరు30 ప్రభాతవార్త :***

గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి పథకం వెనుక కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 14 15ఆర్థికసంఘం నిధులు మాత్రమేనని బీజేపీ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా దశమంత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఎదుగుదలను చూసి తెరాస నాయకులు ఓర్వలేక దాడులు చేస్తున్నారని, మీరు ఎన్నిదాడులు చేసినా వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. బడులు వద్దు బెల్టుషాపులు ముద్దు అన్నట్లుగా యువతను మద్యానికి బానిసచేసి ప్రతినిత్యం విద్యార్థులను తాగుడుకు అలవాటుచేసి నోట్లు ఇచ్చిఓట్లను కొనుక్కోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను చీకటిమయం చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ప్రజలకు అన్ని కనీస అవసరాలు తీర్చడంలో దేశంలో వెనుకబడ్డ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. అత్యధిక నిరుద్యోగం, అత్యధిక ద్రవ్యోల్బణం అత్యధికమద్యం అమ్మకాలు అత్యధిక క్రైమ్‌రేట్, అత్యధిక భూకబ్జాలు అత్యధికంగా విద్యలో వెనుకబడిన రాష్ట్రం, అత్యదిక వైద్యంలో వెనుకబడిన రాష్ట్రం, ఉపాధి, ఉద్యోగాలలో వెనుకబడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. మొదటి తేదీన కనీసం ప్రభుత్వఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో మన ధనికరాష్ట్రం బంగారురాష్ట్రం. ఈరోజు తయారైందంటే ఆ ఘనత దౌర్భాగ్యమైన టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, దబ్బగుంటపల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, కొడ్వటూరు ఎంపీటీసీ నీల శైలజ రమేష్, ఉమ్మెంతల మల్లారెడినడ, బంగారు మహేష్, రెడ్డబోయిన అంజయ్య, ఏనుగుల రామయ్య, నరేందర్, నగేష్, వెంకటేష్, శ్రీకాంత్‌రెడినడ, గద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

**- పార్టీ బలోపేతంకోసం సైనికుల్లాగా పనిచేయాలి..:**

**-జఫర్‌గడ్..:**

బీజేపీ పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బీజేపీ రాష్ట్రనాయకులు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. మండలకేంద్రంలోని రామాలయం బీజేపీ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని, ఇందుకోసం ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐలోని అంజిరెడ్డి, ఉడుగుల రమేష్, వలీపాషా, బుర్రతిరుపతి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్‌హైవేపై యూటర్న్ సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తా

## -ఎంపీ పసునూరి దయాకర్

***రఘునాథపల్లి, నవంబరు30 ప్రభాతవార్త :***

రఘునాథపల్లి మండలకేంద్రంలో యూటర్న్‌కోసం మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి వాటి పరిష్కారంకోసం కృషిచేస్తానని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. గతంలో అఖిలపక్షనాయకుల కోరిక మేరకు బుధవారం రఘునాథపల్లి మండలకేంద్రానికి చేరుకున్న ఎంపీని అఖిలపక్షనాయకులు పూలబోకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గత రెండు సంవత్సరాలుగా మండల ప్రజలు రఘునాథపల్లి నేషనల్ హైవేపై యూటర్న్ లేకపోవడంతో నాలుగు కిలోమీటర్లు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తుందని దీంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎంపీ దయాకర్ యూటర్న్ ఎక్కడైతే బాగుంటుందని పరిశీలించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా మండల ప్రజలు యూటర్న్ కోసం తనను కలవడం జరిగిందని, ఈవిషయమై కేంద్రమంత్రి నితిన్ గడ్కరి, నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లి రైల్వేస్టేషన్‌లో గోల్కొండ, ఇంటర్‌సిటి రైళ్లను నిలుపాలని తెలుపగా రైల్వే జీఎంను కలిసి విన్నవించినట్లు తెలిపారు. త్వరలోనే మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుల పోకల శివకుమార్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, పీఏసీఎస్‌చైర్మన్ చీమలపాటి రవీందర్, కోళ్లరవిగౌడ్, ముసిపట్ల విజయ్, మేకల నరేందర్, మహేందర్‌రెడినడ, మహ్మద్ ఇబ్రహీంపాషా, పాల్గొన్నారు.



# ఎన్‌పీఆర్‌డి అఖిలభారత మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

***జనగామ టౌన్, నవంబరు30 ప్రభాతవార్త :***

చట్టం ప్రకారం వికలాంగులను అవమానపరిచినా, హేలనచేసినా శిక్షించే అధికారం ఉందని డీసీపీ సీతారాం అన్నారు. ఎన్‌పీఆర్‌డి జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన జనగామ జిల్లా డీసీపీ సీతారాంతో ఎన్‌పీఆర్‌డి అఖిల భారత మూడవ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరణ చేయించడం జరిగింది. ఈసందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ సమాజంలో వికలాంగులకు సామాజిక న్యాయం, చట్టం దృష్టిలో అందరితో వీరుకూడా సమానమే అని అన్నారు. అన్నివర్గాలకు కల్పించినట్లు వీరికి సమాన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. 2016ఆర్పీడి చట్టం ప్రకారం వికలాంగులను అవమానపరిచినా, హేలనచేసినా శిక్షించే అధికారం ఉందన్నారు. చట్టంపై జిల్లాలో పైనుంచి కిందిస్థాయి పోలీ అధికారులవరకు అవగాహన కల్పించి జిల్లాలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. అనంతరం ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ మాట్లాడుతూ డిసెంబర్ 26న హైదరాబాద్ నగరంలో వికలాంగుల సమస్యలపై భారీ బహిరంగ సభ, 27,28న అఖిలభారత మూడవ మహాసభలు ప్రతినిధులతో ఉంటుందని, ఈ మహాసభలలో సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాటాల ప్రణాళిక రూపకల్పన జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జనగామ మండల కార్యదర్శి ఇట్టబోయిన మధు, బచ్చన్నపేట మండల కార్యదర్శి కొత్తపల్లి రమేష్, మండల నాయకులు బంద్రు శ్రీశైలం, రావుల శ్రీనివాస్, గుర్రం రమేష్, ఎండి.అన్వర్, నిడిగొండ లక్ష్మి పాల్గొన్నారు.




# జాతీయ రహదారిపై అడ్డంకులు తొలగించాలి

***స్టేషన్‌ఘన్‌పూర్ నవంబరు30 ప్రభాతవార్త :***

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ దగ్గర జాతీయ రహదారిపై అడ్డంకులను తొలగించాలని ఆర్‌టీసీ డిప్యూటీ రీవిజినల్ మేనేజర్ కృపాకర్‌రెడ్డి వరంగల్-1 డిపోమేనేజర్ శ్రీనివాస్‌రావును స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్‌లో కలిసి సమస్య పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకలు మాట్లాడుతూ బస్టాండ్ దగ్గర ఇరువైపులా చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ లోపలకు ఆర్‌టీసీ సర్వీసులు పూర్తిస్థాయిలో రావడంలేదని తెలిపారు. కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగడంలేదని దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్‌టీసీ బస్సులు బస్టాండ్‌లోపలికి వచ్చేవిధంగా కృషిచేయాలని కోరారు. ఇందుకు ఆర్‌టీసీ డిపూనయటీ రీవిజనల్ మేనేజర్ కృపాకర్‌రెడినడ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడిజిల్లా మాజీ కార్యదర్శి కొలిపాక సతీస్, లకావత్ చిరంజీవినాయక్, చింత జగదీష్, గాదెపృధ్వి, నూనవత్ సుమన్‌నాయక్, మామిండ్ల శ్రీనివాస్, జంపాలశ్రీనివాస్, రజాక్, గట్టుకోటేశ్వర్, భూక్యసురేష్‌నాయక్, బానోతు సుమన్, మాలోతు రోహిత్ పాల్గొన్నారు.






## మా బ్రాండ్ షాపును తరలించవద్దు..

**-బోర్లగూడెం బ్రాండ్ షాపు వద్ద నిరసన**

**-సంతకాలు సేకరించి జిల్లా సూపరిండెంట్‌కు ఫిర్యాదు**

*మహముత్తారం, నవంబర్ 30, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని బోర్లగూడెం బ్రాండ్ షాపు మా షాపు మా గ్రామంలో ఉంచి షాపును తరలించ వద్దని బోర్లగూడెం గ్రామస్థులు బుధవారం పద్మావతి వైన్స్ షాపు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాషాపును ఇక్కడ ఉంచకుండా యామన్‌పల్లికి తరలించడానికి యాజమాన్యం రంగం సిద్ధం చేసుకుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. బోర్లగూడెంలో ఉండాల్సిన బ్రాండీ షాపు యామన్‌పల్లికి తరలించ వద్దని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌కు గ్రామస్థులందరూ సంతకాలు చేపట్టి ఫిర్యాదును పంపించనున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. బ్రాండ్ షాపు సంవత్సరం పూర్తయినప్పటికీ షాపును తరలించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. బ్రాండ్ షాపును తరలించకుండా అడ్డుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్తామని, మాగ్రామంలో ఉన్న షాపును మాగ్రామంలోనే ఉండే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*మల్హర్‌రావు, నవంబర్ 30, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ ఇంచార్జ్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు అన్నారు. బుధవారం తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని మల్లంపల్లి, అన్సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లతో పాటు పిఏసిఎస్ డైరెక్టర్‌లు సర్వనాయక్, రమేష్ రెడ్డి, ఏఈఓ మనీషా, రైతులు పాల్గొన్నారు.

## రక్తస్రావంతో పాడి గేదె మృతి

*మల్హర్‌రావు, నవంబర్ 30, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మెడగాని రాజయ్యకు చెందిన పాడి గేదె మూడు రోజుల క్రితం ప్రసవించింది. మూడు రోజుల పాటు తీవ్ర రక్తస్రావం కావడంతో మండల పశువైద్యాధికారి జలపతిరావు చికిత్స అందిస్తుండగా బుధవారం గేదెతో పాటు పుట్టిన దూడ కూడా మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ రూ.50వేల వరకు ఉంటుందని బాధిత రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు న్యాయం చేయాలని రాజయ్య వేడుకుంటున్నాడు.

# మహిళలపై హింసను ఖండిద్దాం..

**-మహిళా సాధికారత కోసం కృషి చేద్దాం**

**-బాలల సంరక్షణాధికారి వెంటకస్వామి**

*మహముత్తారం, నవంబర్ 30, ప్రభాతవార్త*




మహిళలపై జరుగుతున్న హింస, దాడులను ముక్త కంఠంతో ఖండించాలని బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి అంగన్‌వాడీ టీచర్లకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా మహిళలపై హింసకు వ్యతిరేఖ దినం పక్షోత్సవల్లో భాగంగా బుధవారం దొబ్బలపాడు ప్రాథమిక పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళలపై హింసకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆడవారిని ఆటవస్తువులుగా చూసే నీచ సంస్కృతికి స్వస్తి చెప్పినప్పుడే మహిళలు గౌరవింపబడుతారన్నారు. అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా రాణిస్తున్నారని, అయినా మహిళలపై పురుషాధిక్యం తగ్గడం లేదని అన్నారు. సూపర్‌వైజర్ మమత మాట్లాడుతూ.. ఇంట్లో, బయట పని ప్రదేశాల్లో ఎక్కడైనా మహిళలకు వేధింపులు, అవమానాలు ఎదురైతే ధైర్యంగా తప్పి కొట్టాలని, ఆడది అబల కాదు సభల అని నిరూపించాలని అన్నారు. మహిళలకు సముచిత గౌరవం దక్కాలంటే పురుషుల ఆలోచనల్లో మార్పు రావాలని, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిసీపీయూ ఎల్పీపీఓ మొహినోద్దిన్, సోషల్ వర్కర్ లింగరావు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయుడు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు..

**-పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి**

**-పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

*కాటారం, నవంబర్ 30, ప్రభాతవార్త*



రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా బుధవారం కాటారం మండలంలోని కొత్తపల్లి, అంకుషాపూర్ గ్రామాలల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను టిఆర్ఎస్ జిల్లా యుజవన నాయకుడు జక్కు రాకేష్, స్థానిక నాయకులతో కలిసి ఛైర్మన్ నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్ధతు ధర పొందాలన్నారు. దీంతో వెంటనే రైతుల ఖాతాల్లోకే నేరుగా ధాన్యం డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. కావున రైతాంగం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఎంపిటీసీ హట్కర్ రూప-ఒంసింగ్, డైరెక్టర్‌లు ఐలి రాజబాపు, జక్కుల అజయ్ కుమార్, దంద్రు రాజయ్య, రైతులు సురేందర్, లకుమయ్య, సిఈఓ ఎడ్ల సతీష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**-టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు సుజాత**

**-ప్రతాపగిరి టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఏర్పాటు**

**-అధ్యక్షురాలుగా పిట్టల కమల**

*కాటారం, నవంబర్ 30, ప్రభాతవార్త*

గ్రామ గ్రామాన టిఆర్ఎస్ మహిళ కమిటీలను నియమిస్తూ ముందుకు సాగడం జరుగుతుందని టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత అన్నారు. టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు గ్రామాలల్లో మహిళ కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మహిళ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళ కమిటీ అధ్యక్షురాలుగా పిట్టల కమల, ఉపాధ్యక్షురాలుగా రాగం ఎర్రక్క, మాషిపెద్ది బుజ్జమ్మ, ప్రధాన కార్యదర్శిగా గుంటి అరుణ, సంయుక్త కార్యదర్శిగా గడ్డం లక్ష్మీ రాణి, ప్రచార కార్యదర్శిగా దండవేణి ఒదక్క, కోశాధికారిగా దేవునూరి రాజక్క, కమిటీ సభ్యులను నియమించుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతాపగిరి కమిటీ నియామకపు పత్రాన్ని మండల అధ్యక్షురాలు సుజాత అందజేశారు. ఈకార్యక్రమంలో సీనీయర్ నాయకులు ఊర వెంకటేశ్వర రావు, ఉపసర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తెరాస పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

*మహముత్తారం, నవంబర్ 30, ప్రభాతవార్త*



మహముత్తారం మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన సుమారు 10మంది వివిధ పార్టీలకు చెందిన వారు బుధవారం ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను శ్రీధర్‌బాబు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా సాయిబాబా ఆలయ 13వ వార్షికోత్సవ పూజలు

**-పూజలో పాల్గొన్న ఆలయ నిర్వాహకులు గండ్ర సత్యనారాయణ రావు-పద్మ దంపతులు**

**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, ప్రజలు**

*గణపురం, నవంబర్ 30, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఆలయ నిర్వాహకులు గండ్ర సత్యనారాయణ రావు-పద్మ దంపతులచే ఉదయం 5గంటలకు కాకడ హారతి, సాయినాథునికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సాయి నాధునికి సహస్రనామార్చన, దర్శనానికి వచ్చిన భక్తులకు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం సాయినాథునికి మధ్యన హారతి, అయ్యప్ప స్వాములకు భిక్షారాధన, భక్తులకు హమ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. 13వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సాయం సంధ్య హారతి, భజన కార్యక్రమాలు, పల్లకి సేవ, శేజ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. 13వ వార్షికోత్సవం సందర్భంగా దుగ్యాల ఆగమ రావు, కుమారులు దుర్గా నారాయణ రావు స్వరూప, దుగ్యాల రామచంద్రరావు రేఖ అయ్యప్ప భక్తులకు భిక్ష మరియు మహ అన్నదానన నిర్వహించారు. ఈకార్యక్రమంలో దుగ్యాల వాణి లక్ష్మణరావు, లాదల్ల యాదగిరి, కట్కూరి శ్రీనివాస్, అక్షయ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

*కోల్‌బెల్ట్, నవంబర్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులను ఏఐటియుసి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన ఉస్మాన్, బాపిరెడ్డి, సమ్మయ్య, నర్సింగంలు బుధవారం ఉద్యోగ విరమణ చేయగా ఏఐటియుసి ఆద్వర్యంలో ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, బ్రాంచీ నాయకులు ఎండి ఆసీఫ్‌పాష, ఎం రాంచందర్ తదితరులు ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్‌కుమార్, మల్లిఖార్జునరావు, తిరుపతి, ప్రభాకర్, రమేష్, శ్రీనివాస్, రవి, సమ్మిరెడ్డి, లచ్చన్న, సాంబయ్య, ఎండి హసన్, రాములు, సర్వర్‌పాష, సతీష్ పాల్గొన్నారు.

## జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త*



తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అద్యక్షురాలుగా రేగూరి సరోజ, ప్రధాన కార్యదర్శిగా చంద్రకళ, కోశాధికారిగా మోతే వసంత, ఉపాద్యక్షులుగా రామిడి కోమలాదేవి, ప్రచార కార్యదర్శిగా సుజాత ఎన్నికయ్యారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ నియోజకరవ్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**

*గణపురం, నవంబర్ 30, ప్రభాతవార్త*



నియోజక వర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని నగరంపల్లి గ్రామంలో బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా గండ్ర హాజరయ్యారు. ఈసందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసే పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని, ఎవరికి ఏసమస్య ఉన్న పరిష్కరించేందుకు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యుడు యండి చోటేమియా, జిల్లా రైతు విబాగం అధ్యక్షుడు సుంకరి సుధాకర్ రెడ్డి, నగరంపల్లి సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ గండు రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో డిల్లీ కార్యక్రమంను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం డిసెంబర్ 28న చేపట్టనున్న చలో డిల్లీ కార్యక్రమంను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అద్యక్షుడు తీగల ప్రదీప్‌గౌడ్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా పరిపాలిస్తుండగా అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని ప్రకటించి ఇప్పటి వరకు అమలు చేయటం లేదని ఆరోపించారు. పలు మార్లు వర్గీకరణ విషయంలో పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టినప్పటికి అమలు చేయటం లేదని ఆరోపించారు. ఇందులో భాగంగా డిసెంబర్ 28న చలో డిల్లీ కార్యక్రమంను చేపడుతున్నందున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాజన్న, చంద్రమౌళి, బాబు, బిక్షపతి, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలకు సిద్ధం కావాలి

*భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*



దేశంలోని బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం విషయంలో కోలిండియా యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తున్నందున పోరాట ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ అద్యక్ష, కార్యదర్శులు వంగాల రామస్వామి, కంపేటి రాజయ్య కోరారు. కలకత్తాలో బుధవారం జేబీసీసీఐ సమావేశం నిర్వహించగా ఎలాంటి పురోగతి లేకపోవటంతో జాతీయ సంఘాల నాయకులు బహిష్కరించటం జరిగిందని అన్నారు. కాగా బుధవారం పట్టణంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బుధవారం కోల్‌కత్తాలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో ఎలాంటి పురోగతి లేకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, యూనియన్లు 30 శాతం నుండి 28 శాతంకు వేతన సవరణ విషయంలో తగ్గినా యాజమాన్యం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాకపోవటంతో యూనియన్‌లు బహిష్కరించటం జరిగిందన్నారు. కోలిండియా యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ డిసెంబర్ 9న కోలిండియా, సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను పాటించాలని, జనవరి 7న సదస్సు నిర్వహించి సమ్మె తేదిని ప్రకటించటం జరుగుతుందని వెల్లడించారు.

## ధరణీ వ్యవస్దను రద్దు చేయాలని కాంగ్రెస్ నిరసన

*భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త,*



తెలంగాణ రాష్ట్రంలో ధరణి వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చేపట్టిన నిరసన దీక్ష ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ దీక్ష కార్యక్రమంకు డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జీ సత్యనారాయణరావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో భూసమస్యలను పరిష్కరించుటకు తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌లో అనేక లోపాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కాగా రైతుల సమస్యలను పరిష్కరించకపోగా ఇతర సమస్యలను రైతులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. గత ఎన్నికల సమయంలో సీఎం కేసిఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్ధానాలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. దాన్యం కొనుగోలు చేసే క్రమంలో తరుగు పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరించటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, విజయ్, శ్రీదేవి, రామచంద్రయ్య, దేవన్, మహేష్, శ్రీనివాస్, సరోజన, రాయమల్లు, సంతోష్, రాయమల్లు పాల్గొన్నారు.

## ఆయుష్ దవాఖానకు భూమి పూజ చేసిన ఎంఎల్ఎ

*భూపాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆయుష్ దవాఖానకు బుధవారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మూడు ఆయుష్ దవాఖానలకు మంజూరు చేయగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు అవకాశం కల్పించి దవాఖాన ఏర్పాటుకు సహకరించిన సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 30, (ప్రభాతవార్త):*
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని కేంద్రంలోని రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ల



జగన్నాథ భవనంలో మండ రాజన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలవుతున్నా సమస్యలు అలాగే ఉన్నాయని, కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఇచ్చిన మాట నిలబెట్టు కోలేదన్నారు. నిరుద్యోగ సమస్య బాగా పెంచిన ఘనత మోడీ ప్రభుత్వ ందేనని విమర్శించారు. ప్రపంచంలో 121 దేశాలలో అభివృద్ధిని పరిశీలిస్తే మనదేశం 107వ స్థానంలో ఉందని సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, శెట్టి వెంకన్న, గుణగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, ఆంగోతు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, గాడిపెల్లి ప్రమీల, కుంట ఉపేందర్, కుర్ర మహేష్, మారుతినేని పాపారావు, బొల్లం అశోక్, గుణగంటి మోహన్, భూక్యా హరి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, నవంబర్ 30, (ప్రభాతవార్త):*
గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాల



ధరించి తోటి స్వాములకు ఆదర్శంగా ఉంటూ గురుస్వామిగా నిలిచిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బుధవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ ప్రధాన పూజారి నంబూద్రి చేతుల మీదుగా అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. ముందుగా పూజారి అయ్యప్ప మాల ఎమ్మెల్యే మెడలో వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యునిగా నవీన్

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30, (ప్రభాతవార్త):*
జిల్లా కేంద్రంలోని శిఖార్‌ఖాన్‌గడ్డ సిపిఐ పార్టీ శాఖ బాధ్యులుగా ఉన్న రేషపల్లి నవీన్ గత నెల 27, 28, 29 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర మహాసభలలో ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికోవడం జరిగింది. గత 15 సం॥లుగా ఏఐటియుసిలో ని యోజకవర్గ కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ, గత కొన్ని రోజుల క్రితం తొర్రూరు పట్టణంలో జరిగిన ఏఐటియుసి జిల్లా మహ సభ లలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజ య్, సహాయ కార్యదర్శి బి. అజయ్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# దరణి రద్దు చెయ్యాలి రైతుల రుణమాఫీ చెయ్యాలని

### కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో దర్నా

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*
పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మహబూబాబాద్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో దర్నాచేశారు. దరణి వెంటనే రద్దుచెయ్యాలని రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను, రైతుల రుణ మాఫీని చెయ్యాలని నినాదాలు చేశారు. గత 8ఏండ్లుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2006 అటవిహక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన వారందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధా, మాజీజడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్, జిన్నారెడ్డి పద్మజావెంటేశ్వర్లు, డాక్టర్ మురళీనాయక్, నాలుగు మండలాలోని నాయకులు కార్యకర్తలు ఈ దర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యానికి కృషి

### -ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం

*గార్ల, నవంబర్30 (ప్రభాతవార్త):*
ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులందరికి మెరుగైన వైద్యం అందించడానికి తమవంతుగా కృషి చేస్తామని జిల్లా సూపరిండెంట్ బి. వెంకట రాములు అన్నారు. వైద్యవిధాన పరిషత్ ఆదీనంలోకి వచ్చిన



మండల కేంద్రంలోని 30పడకల ఆసుపత్రిని బుధవారం ఆయన సంద ర్శించి ఆసుపత్రిలోని వైద్యప్లాంట్. ఫార్మసి గది, ల్యాబ్,లను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి రోజువారి వచ్చే రోగుల వివరాలను ఆసుపత్రి సూపరిండెంట్ టి.రాజేష్‌ను అడిగితెలుసుకొని ఆసుపత్రి నిర్వహ ణపై సంతృప్తం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య బృందిని నియమించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతా ధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో రోగులకు అందు బాటులో ఉంటు వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ప్రత్యేక వైద్యనిపుణులు, పోస్టుమార్ట ం గది నిర్మాణం జరపాలని విలేకర్లు అడిగగా ఈవిషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. తొలిత జిల్లా సూపరిండెంట్ మొట్టమొదటి సారిగా ఆసుపత్రి సందర్శనకు రావడాన్ని వైద్యసిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి స్వాతి కుమార్, వైద్యులు వరుణ్, పి.జ్యోతి, వైద్యసిబ్బంది జ్యోతి, రమాదేవి, ఉషా, తదితరులున్నారు: కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను ఎందుకు కూల్చారు

# మున్సిపల్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*
పట్టణంలోని నర్సంపేట బైపాస్ రోడ్డులో 8ఏండ్లక్రితం నిర్మించిన కాంగ్రెస్‌పార్టీ గద్దెను అర్ధరాత్రి మున్సిపల్ సిబ్బంది కూల్చివేసిన తీరుపట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్ సిబ్బంది కూల్చివేసిన కాంగ్రెస్ పార్టీ గద్దెను టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ ,మాజీ జడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు , ఐఎన్‌టియుసి జిల్లాఅధ్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, పట్టణ ఎస్టీసెల్ నాయకులు శంకర్‌నాయక్.పట్టణ యూత్ నాయకులు గాడిపెల్లి అనిల్ తదితరులు ఉన్నారు. యదాస్థానంలోనే కాంగ్రెస్ పార్టీ గద్దెను పునర్నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో ఆందోళ చేస్తామని హెచ్చరించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# వాహనాల వేలంపాట పూర్తి

### - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

*మహబూబాబాద్, నవంబర్ 30, (ప్రభాతవార్త):*
జిల్లాలో ఎవరూ గుర్తు పట్టనటువంటి, ఎవరికి సంబంధించినవి కానివి, ఎవరు తీసుకెళ్లని వాహనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆరు నెలల



గడువు ముగిసిన తర్వాత పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలకు బుధవారం బహిరంగ వేలంపాట జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. ఇందులో 50 వాహనాలకు వేలంపాట నిర్వహించడం జరిగిందని, వాటికి ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం నగదు చెల్లించి వాహనాలను తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సదానందం, జనార్దన్ రెడ్డి, సిఐలు ఫణీందర్, సతీష్, వెంకటరత్నం, పూర్ణచందర్, నర్సయ్య, లాల్‌బహదూర్, సురేష్, వేలంపాట కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు రక్షణ జిల్లా కమిటీ సభ్యునిగా షకీల్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 30, (ప్రభాతవార్త):*
మైనార్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక వక్ఫ్‌బోర్డును ఏర్పాటు



చేయగా అందుకు మహబూబాబాద్ జిల్లా వక్ఫ్‌బోర్డు రక్షణ జిల్లా కమిటీ సభ్యునిగా జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని కంకరబోడు ప్రాంతానికి చెందిన ఎండి షకీల్ ఎన్నికయ్యారు. అందుకు బుధవారం జిల్లా కలెక్టర్ కె. శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి నియామకపత్రాన్ని అందచేశారు.

# జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రొటెక్షన్ కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 30, (ప్రభాతవార్త):*
జిల్లాలోని మైనార్టీ ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రొటెక్షన్ కమిటీని నియమించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి బి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, సభ్యులుగా జిల్లా ఉన్నతా ధికారులు, మైనార్టీ వర్గం నుండి ముగ్గురు ఎన్జీవోలను నియమించడం జరిగిందని, అందులో మహ్మద్ షకీల్, మహ్మద్ ఫాతిమా, మహ్మద్ అఖిల్ ఉల్లాలను నియమించడం జరిగిందని తెలిపారు.

# బాలల పరిరక్షణ కమిటి

*బయ్యారం నవంబరు 30 (ప్రభాతవార్త):*
మండలంలోని బాలాజీపేటలో బుధవారం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటి ఏర్పాటు ఆదేవిదంగా శిక్షణకార్యక్రమం కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జగన్‌తో పాటు జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ రమేష్, సామాజిక కార్యకర్త వెంకన్నలు మాట్లాడుతూ గ్రామ స్థాయి బాలలపరిరక్షణ కమిటి వాళ్లు గ్రామంలోఎలాంటి బాలలకు సంబందించిన సమస్యలను కమిటి దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో జిపి సెక్రెటరీ రాజకుమార్, కోఆప్షన్‌సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు ,పాఠశాల హెచ్‌యం, ఎఎన్‌యం. ఆశ, ఎస్‌యంసి కమిటి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### పర్యవేక్షణ లేని టీచర్ సస్పెండ్

### రూ.4.35లక్షలు రికరవీకి ఆదేశం : జిల్లా కలెక్టర్ శశాంక

*నర్సింహులపేట,నవంబర్ 30,ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా పాఠశాల బలోపేతానికి మన ఊరు,మన బడి పథకం ద్వార పాఠశాలల అభివృద్ధికి నిధులు కెటాయించడం జరుగుతుందని,పాఠశాలలో జరిగే అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక హెచ్చరించారు.బుధవారం మండలంలోని లోక్యాతండ ఎంపిపి స్కూల్‌ను సందర్శించి పాఠశాల అభివృద్ధి,తాగునీటి ఏర్పాట్లు,మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి నిర్మాణం చేపట్టిన పనులు అసంపూర్తిగా,నాణ్యత లోపంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నిదులు కేటాయిస్తే సంబందిత ఇంజనీరింగ్ అధికారి మానిటరింగ్ లేకపోవడం,పాఠశాల ఉపాద్యాయుడు పర్యవేక్షన లేకపోవడంతో ఇంజనీరింగ్ అధికారితోపాటు ఎచ్‌ఎంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి,సంబందిత ఇంజనీరింగ్ అధికారి,ఎచ్‌ఎం జీతంనుండి రికవరీతోపాటు విలేజీ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌ను పరిశీలించగ నిర్మాణం తీరు సరిగ్గా లేకపోవడంతో పాఠశాల ఎచ్‌ఎం శ్రీనివాస్‌స్వామిపై సస్పెన్సుకు అదేశించారు.అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు జలశక్తి అభియాన్,కృషి విజ్ఞానకేంద్రం వారి సహాకారంతో ఏర్పాటు చేసిన కిసాన్‌మెళా కార్యక్రమంలో కలెక్టర్ హజరై మాట్లాడుతూ....రైతాంగం సంక్షేమం దృష్టిలో పెట్టుకుని రైతులు తాము పండించిన పంటలను కింటాకు రూ.18వందలకు విక్రయించుకుంటూ,విత్తనాల కోసం వేలాధి రూపాయలను ఖర్చుచేయడం మంచి పద్దతికాదన్నారు.జిల్లాలో రైతుల సంక్షేమం కోసం 82 రైతు వేధికలను ఏర్పాటుచేసిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా యశాఖ అధికారి చత్రునాయక్,ఉద్యానవన అధికారి సూర్యనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హే,ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి,తహశీల్దార్ వివేక్,సర్పంచ్‌లు రజితారెడ్డి,శాంతి,రైతు సమితీ మండల కోఆర్డీనేటర్ మధుసూధన్‌రెడ్డి,వ్యవసాయ సంచాలకులు శోభన్ బాబు,మండల వ్యవసాయ అధికారి రవీందర్‌రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ మాలతి తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి

*దంతాలపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*

రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తూ శాస్త్రీయ తిరోగమన భావాలను బోధించే విధంగా రూపొందించిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార యాత్రలో భాగంగా స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004లో నాటి బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫెన్షన్ విధానాన్ని ఉపసంహరించి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కోశాధికారి కొండా నాగమల్లయ్య, మండలాధ్యక్షులు కొండా యాకయ్య, ఉపాధ్యక్షులు భూక్యా పార్వతి రాథోడ్, కోశాధికారి రాపోలు విజయ్ కుమార్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి, సాధిక్ అలీ, శ్రావణ్ కుమార్, యాకూబ్ అలీ, యాకమల్లయ్య, రాములు, రేణుకాదేవి, మంజుల, పద్మావతి, సురేష్ బాబు, ఖలీల్, పాల్గొన్నారు.



## గాయకుడు విజయకుమార్ మృతి పలువురి సంతాపం

*నెల్లికుదురు,నవంబర్ 30,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో తన మాటపాటలతో ప్రజలను ఉద్యమంలో మమేకం చేసిన అంద కళాకారుడు,గాయకుడు మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన బుద్దె విజయకుమార్ (46) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు.కాగ తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్,గిద్దె రాంనర్సయ్య,రసమయ బాలకిషన్ వంటి ప్రముఖ కళాకారులతో కలిసి అనేక ధూంధాం కార్యక్రమాల్లో తనదైన శైలితో పాటలు పాడారు.ఆయన మృతిపట్ల పలువురు నేతలు దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తమ ప్రగాఢ సానుభూతి తెలిపి,ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. మృత దేహాన్ని సందర్శించి పరమార్శించి వారిలో తొర్రూరు జడ్పీటీసి మంగళంపెల్లి శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ నల్లాని నవీన్‌రావు,ఎంపిటీసి నల్లాని శోభాపాపారావు,తెరాస మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, బిసి సంఘం రాష్ట్రనేత గిరిగాని బిక్షపతిగౌడ్, మిత్రులు, నాయకులు, గ్రామప్రజలు, కళాశాల అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది : ఎస్సైజితేందర్

*నెల్లికుదురు,నవంబర్ 30,ప్రభాతవార్త*

మలిదశ తెలంగాణ తొలి ఉద్యమంలో అమరుడు పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని స్థానిక ఎస్సై పత్తిపాక జితందర్ అన్నారు.బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై చేతుల మీదుగా డిసెంబర్ 1న నిర్వహించే అమరుడు పోలీస్ పుట్టకోక్కుల కిష్టయ్య వర్ధంతికి సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సోసైటీ మండల అధ్యక్షులు కుక్కుల ఐలయ్య,మండల యూత్ అధ్యక్షులు దుస్స యాకయ్యలు మాట్లాడుతూ..వర్ధంతి కార్యక్రమానికి స్థానిక జితేందర్‌తోపాటు ఎస్ఐ పణిధర్,ఏఎస్ఐ యాకయ్యలతోపాటు పలువురు విచ్చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నైనాల సోసైటీ మాజీ అధ్యక్షులు నారబోయిన మల్లయ్య,మునిగలవీడు సోసైటీ చైర్మెన్ దుస్స నర్సయ్య పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక అనగాష్టమి వ్రతం

*జఫర్‌గడ్, నవంబరు 30 ప్రభాతవార్త :*

జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోఘనంగా అనగాష్టమి సామూహిక వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున అనఘామాత వ్రతాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వరంగల్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ వ్రతం విశిష్టతలను నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.యుగంధర్, శ్రీరాములు, పల్లసుధాకర్, చిట్టిమల్ల కృష్ణమూర్తి, ఇమ్మడి అశోక్, దొడ్డరాజ్‌కుమార్, బోనగిరి శ్రవణ్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.






## ఆరాధ్య డయాగ్నోస్టిక్స్ ప్రారంభించిన ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు

*పాలకుర్తి, నవంబరు30 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో డాక్టర్ చిలుకమారి నాగేశ్వర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య డయాగ్నోస్టిక్స్ ఆస్పత్రిని బుధవారం ఎర్రబెల్లి



దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ప్రారంభించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అయ్యప్పస్వాముల మాలదారుల శరణుఘోశతో మహాపడిపూజ మహా అన్నదానం కార్యక్రమానికి ఉషాదయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, ఇమ్మడి ప్రకాష్, కల్వాల భాస్కర్‌రెడినడ, బుర్కా కుమారస్వామి, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరు నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కథల పుస్తల బహుకరణ

*జనగామ, నవంబరు30 ప్రభాతవార్త :*

జనగామ మండలం నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్మకంచ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో



పోలాండ్‌లో నివాసం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, ప్రవాసభారతీయుడు జంగిలి రాంచందర్-ఉదయశ్రీ దంపతుల పిల్లలు రిషి సాత్విక్, రేవంత్ సుధిత్‌లు తమ జన్మదినం సందర్భంగా తమ పొదపు డబ్బుల నుంచి ఖరీదు చేసి పంపించిన వంద కథల పుస్తకాలను వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నోడల్ ఆఫీసర్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మాతృభూమిపై ఉన్న మమకారంతో పాఠశాలలకు పుస్తకాలు అందచేసినందుకు దాతలను అభినందించి శుభాశిస్సులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు స్వర్గం ప్రకాశం, వంగాల రాజేందర్, వలబోజు క్రిష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు చల్లా అరుణ, సుశీల, జయశ్రీ, వీరనర్సయ్య, దివాకర్‌రెడ్డి, చక్రాధర్, సుధాకర్, సత్యనారాయణ, రాజారవీందర్ రెడ్డి,నాగరాజు, క్రిష్ణంరాజు, వృకోధర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

*జఫర్‌గడ్, నవంబరు30 ప్రభాతవార్త :*

మండలంలోని తిమ్మాపురం గ్రామానికిచెందిన ఎర్ర సోమయ్య అనారోగనయంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన మారపల్లి అశోక్ మరణిచండంతో దశదినకర్మలో పాల్గొన్నారు.

## బాలికలు అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

విద్యా సంస్థల్లో, బయటి సమాజంలో లైంగిక వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సహాయం అందించడానికి పోలీస్‌శాఖ సిద్దంగా ఉందని మహబూబాబాద్ సిసిఎస్ సిఐ జి.మోహన్ అన్నారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో మహబూబాబాద్ జిల్లా షి టీం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై వివరించారు. ప్రధానంగా లైంగిక వేధింపుల విశయంలో బాలికలు ధైర్యంగా వ్యవహరించి పోకిరీల ఆట కట్టించే విధంగా సమయస్పూర్తితో వ్యవహరించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులు సహకారం తీసుకోవాలని, హెల్ప్‌లైన్లను, షీ టీంల సేవలను వినియోగించుకోవాలన్నారు. అమ్మాయిల అపహరణ, టీజింగ్, ర్యాగింగ్ వంటి చర్యలను ఎలా పరిష్కరించుకోవాలనే దానిపై పలు సూచనలు చేసారు. సైబర్ మోసాల పట్ల కూడా బాలబాలికలు అంత్యంత జాగరూకతతో వ్యవహరించాలన్నారు. గూడూరు ఎస్ఐ బి.సతీష్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలను వివరించి వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేసారు. విద్యార్థులు అలాంటి వాటి జోలికి వెళ్లకుండా బుద్ధిమం తులుగా చదువు పట్లనే శ్రద్ధ చూపాలన్నారు. జెడ్పీటీసీ సుచిత్ర మాట్లాడుతూ విద్యాసంస్థలలో ధైర్యంగా ఉండాలని, కేవలం చదువుపైనే ధృష్టి సారించి తమ బంగారు భవిశ్యత్తును తీర్చిదిద్దుకోవాలని, బాలురు కూడా ఇదే విధానాన్ని పాటించాలన్నారు. ఇంకా ఈ అవగాహన సమావేశంలో హెచ్ఎం పొడెం కాంతారావు, భరోసా ప్రతినిధి తాజుద్దీన్, ఎస్ఐ గాలిబ్, అరుణ, ఊర్మిళ, జ్యోత్స్న, స్థానిక బాలురు, బాలికల హైస్కూళ్లు, అరవింద హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతీ వికలాంగుడికి రేషన్‌కార్డు ఇవ్వాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు30 ప్రభాతవార్త :*

జీవో13 ప్రకారం 40శాతం వైకల్యం ఉన్న ప్రతీ వికలాంగునికి ప్రత్యేక రేషన్‌కార్డులుజారీ చేయాలని మండల కేంద్రంలో వికలాంగులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, మోడల్‌కాలనీ ఏర్పాటు చేయాలని ఎంపీఆర్‌డీ




జనగామ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ తోట సురేందర్ కోరారు. బుధవారం ఎన్పీఆర్‌డి స్టేషన్‌ఘన్‌పూర్ మండల గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్ అధ్యక్షతన ఎన్‌పీఆర్‌డీ అఖిలభారత మూడవ మహాసభల వాల్‌పోస్టర్‌ను స్థానిక తహసీల్దార్ లావుడ్య పూల్‌సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమంకోసం ఆసరాపింఛన్లు, అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని ప్రతీ వికలాంగుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తోట సురేందర్ మాట్లాడుతూ డిసెంబరు 26,27,28 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే మహాసభలకు వికలాంగులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎడ్లరమాదేవి, ఆకారపు కుమార్, గడపక యాదగిరి, పులిగిల్ల రాజయ్య, కామల్ల శ్రీనివాస్, విశ్వనాథం, గాదెరాములు, అనంతపురం బుచ్చయ్య, యశోద, రేణుక పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ కొరకు మాదిగ ఉపకులాలు ఏకంకావాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు30 ప్రభాతవార్త :*

ఎస్సీ వర్గీకరణకొరకు మాదిగ ఉపకులాలన్నీ ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డుదయాకర్ పిలుపునిచ్చారు. డివిజన్‌కేంద్రంలో బుధవారం మహాజన సోషలిస్ట్‌పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి సందెన రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బొడ్డుదయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ

వర్గీకరణ కొకు మాదిగ ఉపకులాలను ఏకతాటిపైకి తీసుకవచ్చి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని తెలిపారు. ఎంఎస్‌పీ నాయకులు గ్రామ గ్రామాన తిరిగి మహాజన సోషలిస్టు పార్టీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. డిసెంబరు28న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలోగంగారపు శ్రీను, జేరిపోతుల సుధాకర్, తాళ్లపల్లికుమార్, కొడిదేటి కుమార్, తాటికాయల చిరంజీవి, అబ్బయ్య, నలిమేల నాగరాజు, ఏలియా శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలి

*జఫర్‌గడ్, నవంబరు30 ప్రభాతవార్త :*

విద్యార్థి ఫెడరేషన్ అఖిలభారత మహాసభలు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యాన్న నాయక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.



ఈసందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలుపరిషనకరించాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ అఖిలభారత మహాసభలు తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీలో డిసెంబరు 13 నుంచి 16వరకు జరుగుతాయని మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో తరుణ్, అర్జున్, స్వాతి, హారిక, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడుగా బాబయ్య

*పాలకుర్తి, నవంబరు30 ప్రభాతవార్త :*

టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షుడిగా వీరమల్ల బాబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు రంజిత్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో జరిగిన సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడుగా వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శిగా చిదురాల రమేష్, ఉపాధ్యక్షుడుగా తోట వెంకట్, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఆర్.సరస్వతి, కోశాధికారిగా గంధసిరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బాబయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపట్ల తనవంతుకృషి చేస్తానని, వారిసమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తానని, తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని అప్పరాజుపల్లి గ్రామం వద్ద జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన భూక్య రాజు(23) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కేసముద్రం మండలం కట్టుకాలు వతండాకు చెందిన భూక్య రాజు (హమాలి) నాలుగు రోజుల క్రితం గూడూరు మండలంలోని జంగుత ఒడాలో ధాన్యం లోడ్ కొరకు ట్రాక్టర్ తీసుకొని వెళుతుండగా ట్రాక్టర్



డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపిన క్రమంలో అప్పరాజుపల్లి మూలమలుపు వద్ద హఠాత్తుగా ట్రాలీ ఒక పక్కకు ఒరిగింది. దీంతో ట్రాలీలో కూర్చున్న రాజు రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిసు_ుండగా బుధవారం మృతి చెందాడు. కాగా ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే తన భర్త ప్రమాదానికి గురై మృతి చెందినట్లు రాజు భార్య రుకి ్మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ భూక్య రవిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

## కల్వలలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

*కేసముద్రం, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాని ్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్



బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి ఒక్కరికి అన్ని రంగాల్లో న్యాయం జరుగుతున్నదన్నారు. దేశం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సిఎం కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజలకు అండగా నిలబడడమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, ఎంపిడిఓ రోజారాణి, సర్పంచ్ గంట సంజీవరెడ్డి, నజీర్, ప్రవీణ్, యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

## 40మేకలు చోరీపై కేసునమోదు

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు30 ప్రభాతవార్త :*

వ్యవసాయ క్షేత్రం వద్ద కొట్టంలోని మేకలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామ శివారున మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక సిఐ అల్లె రాఘవేందర్ అలాగే బాధితుని కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. శివునిపల్లి గ్రామానికిచెందిన పిట్టల మల్లయ్య అనే రైతు తన 40మేకలను మేతకు తీసుకవెళ్లి మంగళవారం రాత్రి వ్యవసాయ క్షేత్రం వద్ద మేకల కొట్టంలో తోలి ఇంటికి వచ్చాడు. బుధవారం తెల్లవారుజామున వ్యవసాయ క్షేత్రానికి వెళ్లగా కొట్టంలోని మేకలు కనిపించలేదని, దీంతో ఆందోళన చెంది మల్లయ్య చుట్టుపక్కల వెతికిచూశాడని, ఎక్కడా కూడా మేకలు కనిపించకపోవడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మేకలను దొంగిలించారని బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ముందు మెరుగులు వెనుకాల బీటలు

## కస్తూర్బా నూతన భవన దుస్థితి అధికారుల పర్యవేక్షణ కరువు గుత్తేదారుల ఇష్టారాజ్యం...?

ప్రభాతవార్త- నల్లబెల్లి:
రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ సంయుక్తంగా ప్రభుత్వ విద్య ప్రమాణాలను పెంచేందుకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆయా ప్రాంతాలలో నూతన భవనాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తుంటే కొంత మంది గుత్తేదారులు ఈ భవన నిర్మాణ పనులను చేజిక్కించుకొని ముందు మెరుగులు వెనుకాల బీటలు అనే చందంగా కలకాలం ఉండాల్సిన పాఠశాల భవనాలు ఆదిలోనే హంసపాదులా ఉంటున్నాయనేందుకు నిలువెత్తు సాక్ష్యం నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం జూనియర్ కళాశాలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో అదనపు నూతన భవనాన్ని మంజూరి చేసింది. ఈ నేపథ్యంలో కొంత మంది గుత్తేదారులు ఈ భవన నిర్మాణ పనులను చేపట్టి నాసీరకంగా నిర్మించడంతో పాటు లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృదా చేసేవిధంగా నిర్మాణం చేపట్టడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ సమగ్ర శిక్షా, ఏడబ్ల్యూపిఅండ్‌బి శాఖ ద్వారా రూపాయలు 205.00 లక్షల నిధులు ఈ అదనపు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయడంతో గుత్తేదారులు ఈ నూతన భవనాన్ని రాసీరకంగా నిర్మించారు. ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఈ భవనాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందు వైపు భవనానికి మెరుగులు దిద్దిన గుత్తేదారులు వెనుకవైపు నాసీరకం పనులు కనిపించే విధంగా ఉన్నాయి. దీంతో పలు కాలాల పాటు ఉండాల్సిన భవన నిర్మాణం బీటలు వారి మరో పక్క సానిటేషన్ పైప్‌లైన్ మ్యాన్‌హోల్ నిర్మాణంలోనే దెబ్బతిన్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని పలువురు వాపోతున్నారు. భవన నిర్మాణం చేపట్టే సమయంలో పనులను ఎప్పిటికప్పుడు పర్యవేక్షించాల్సిన సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇదే అదనుగా గుత్తేదారులు ఈ భవనాన్ని నాసిరకంగా నిర్మించారని పలువిమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు నాణ్యత ప్రమాణాలతో బీటలు బారిన ప్రాంతంలో పటిష్టంగా నిర్మాణం చేపట్టే విధంగా దృష్టి పెట్టాలని అదేవిధంగా సదరు గుత్తేదారుపై చర్యలు చేపట్టి సంబందిత నిధులను రికవరి చేయించి భవన నిర్మాణం నాణ్యతగా నిర్మించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# రామప్పను సందర్శించిన ఆర్థికశాఖ కార్యదర్శి



వెంకటాపూర్, నవంబర్ 30, ప్రభాతవార్త :
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయాన్ని ఆర్థికశాఖ కార్యదర్శి డా. టికె శ్రీదేవి ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యతో కలిసి బుధవారం సందర్శించారు. ఆలయ అధికారులు, పూజారులు ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఆలయం గైడ్ ద్వారా రామప్ప దేవాలయం శిల్ప కళాసంపద గురించి తెలియజేశారు. గుడిలోని రాతి కట్టడాలను, శిల్పకళా నైపుణ్యాన్ని గైడ్ వివరించారు. పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన మౌళిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర రామప్ప చెరువు ప్రత్యేకతతో పాటు ఉపాలయాల పరిరక్షణకు నిర్మాణాలకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఆర్థిక కార్యదర్శి టికె శ్రీదేవి, కలెక్టర్ రామప్ప సరస్సులో బోటింగ్ చేస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామప్ప చెరువు కట్టపైనున్న ఆలయాలతో పాటు రామప్ప దేవాలయానికి పశ్చిమ భాగంలో ఉన్న కాలభైరవుడి ఆలయాన్ని సందర్శించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యల గురించి, దాని పూర్తి డీపీఆర్ పంపించాలని రాష్ట్ర పురావస్తు అధికారులను ఆదేశించారు. రామప్ప కట్టడం అద్భుతమని ఆమె పేర్కొన్నారు. ఆలయ మండపంలో వారిని అర్చకులు శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. రామప్ప ఆలయ సందర్శనకు వచ్చిన విద్యార్థులతో ఆమె కాసేపు ముచ్చటించారు. రామప్ప విశిష్టతను అందరు తెలుసుకొని ప్రతి విద్యార్థి ఒక ఆర్టికల్ రాసి తనకు పంపించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు శాఖ ఏడిలు నర్సింగ్, మల్లు నాయక్, ఉమ్మడి జిల్లా పర్యాటకశాఖ అధికారి శివాజి, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ అధికారి కుసుమ సూర్యకిరణ్, తహసీల్దార్ మంజుల, టూరిజం కార్పొరేషన్ మేనేజర్ అశోక్, ఏఎస్సై క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులు పూర్తిచేయాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులు వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మన ఊరు మనబడి ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, సంబంధిత సిబ్బంది, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో 508స్కూల్లో గుర్తించబడిన 176పాఠశాలల్లో మొదటి దశలో మన ఊరు మనబడి పనులు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికీ 67పాఠశాలల్లో పనులు పూర్తికాగా, 64పాఠశాలల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిధులను వెంటవెంటనే విడుదల చేస్తూ పాఠశాలల్లో డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, పెయింటింగ్, బ్లాక్‌బోర్డులు, ఇలా వివిధ 12రకాల పనులను నిర్వహిస్తుందన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది చేసిన పనులకు వెంటనే ఎంబీ రికార్డుచేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ప్రత్యేకాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటవెంటనే పూర్తిచేసి రోజువారి నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో రాము, ఆర్ అండ్‌బి ఈఈ హుస్సేన్, మన ఊరు మనబడి ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమంలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.సాంబశివరావు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
కంటి వెలుగు- 2 కార్యక్రమం క్రింద అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి. సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు-2 కార్యక్రమం క్రింద హనుమకొండ జిల్లాలో 48 మంది ఫారా మెడికల్ ఆప్తలమిక్ ఆఫీసర్లను ఔట్ సోర్సింగ్ పద్దతిలో పని చేయుటకు నెలకు రూ.30వేల పారితోషికం చెల్లించే విధంగా రెండు సంవత్సరాల డిప్లమ ఇన్ ఆప్తలమిక్ అసిస్టెంట్ లేదా డిప్లమ ఇన్ అప్థోమెట్రీ కోర్సు పూర్తి చేసిన వారు ఈ యొక్క పోస్టులను డిసెంబర్ 1 నుండి ఐదవ తేది వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని డిసెంబర్ 7వ తేదిన ప్రొవిజనల్ మెరిట్ లీస్టలను విడుదల చేస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో 8వ తేది సాయంత్రం ఐదు గంటలలోపు లిఖిత పూర్వకంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు.

## లంచం తీసుకుంటూ

# పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

### ఇంటి అనుమతికోసం రూ.4500 లంచం డిమాండ్

### కార్యదర్శితోపాటు ఏసీబీకి చిక్కిన మరొకరు



రఘునాథపల్లి, నవంబరు30 ప్రభాతవార్త :
రఘునాథపల్లి మండలకేంద్రంలో ఓ ఇంటి అనుమతి విషయమై పంచాయతీ సెక్రటరీ లంచం డిమాండ్ చేయడం చర్చనీయాంశమైంది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులను వలపన్ని పట్టుకుంటున్నారు. తాజాగా పంచాయతీ కార్యదర్శి ఏసీబీ వలకు చిక్కాడు. ఓ ఇంటి అనుమతి కొరకు రూ.4500లంచం తీసుకుంటుండగా రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మండలకేంద్రమైన రఘునాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పేర్ని మల్లేశ్ తమ ఇంటి అనుమతి విషయమై పంచాయతీ కార్యదర్శి సంతోష్‌ను సంప్రదించాడు. ఐతే పనిచేసేందుకు కార్యదర్శి సంతోష్ పెద్దమొత్తంలో లంచం డిమాండ్ చేశాడు. చివరకు లంచంగా రూ.4500 ఇచ్చేందుకు ఒప్పుకున్న మల్లేశ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారు ఇచ్చిన ప్లాన్ ప్రకారం రఘునాథపల్లి గ్రామపంచాయతీలో మల్లేశ్ లంచం రూ.4500 ఇవ్వగా తీసుకుంటున్న కార్యదర్శి సంతోష్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసులో ఏసీబీ అధికారులు ఇదే గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది నగేష్‌ను కూడా ట్రాప్‌చేసి పట్టుకున్నారు. సంతోష్, నగేష్‌ను విచారించారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. వరుసగా జరుగుతున్న ఏసీబీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఈ దాడిలో ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

